జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 106 | హైదరాబాద్, ఫిబ్రవరి 03 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## రక్షణ కోసం..
# విదేశాలపై ఆధారపడలేం

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



బెంగళూరు,ఫిబ్రవరి 02, ప్రజాపాలన : భారత దేశం రక్షణ కోసం విదేశాలపై ఆధారపడజాలదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం ఆయన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) రెండో లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎల్‌సీఏ) ప్రొడక్షన్ లైన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రక్షణ అవసరాలకోసం విదేశాలపై ఆదారపడలేమని చెప్పారు. హెచ్ఏఎల్‌కు కొత్త ఆర్డర్స్ వచ్చే విధంగా అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. కోవిడ్-19 మహమ్మారి వేధిస్తున్నప్పటికీ, రూ.48 వేల కోట్ల విలువైన ఆర్డర్లను సాయుధ దళాలు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఇది స్వదేశీ రక్షణ సేకరణలో అతి పెద్దదని తెలిపారు. దీంతో భారత దేశ ఏరోస్పేస్ రంగం నూతన శిఖరాలను అధిరోహిస్తుందన్నారు. మన దేశంలో తయారవుతున్న తేజస్ ఎం1ఏ యుద్ధ విమానాల పట్ల చాలా దేశాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే హెచ్ఏఎల్‌కు విదేశాల నుంచి ఆర్డర్లు వస్తాయని హామీ ఇచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం ఇచ్చిన ట్వీట్‌లో, బెంగళూరులో హెచ్ఏఎల్‌కు చెందిన కొత్త ఎల్‌సీఏ-తేజస్ ప్రొడక్షన్ లైన్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. స్వయం సమృద్ధ భారత్ కార్యక్రమంలో భాగంగా మన దేశం రక్షణ పరికరాల తయారీ సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టిపెట్టిందని చెప్పారు. భారత దేశం తన రక్షణ కోసం ఇతర దేశాలపై ఆధారపడజాలదన్నారు.

మిగతా 3లో..

# సిద్దిపేటలో తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన హరీష్ రావు

- ఇకపై పేదలందరికీ 57 రకాల పరీక్షలు ఉచితం
- మరో వారంలో సిటీ స్కాన్,ఆరు నెలల్లో ఈసీజీ,ఎక్స్ రే సెంటర్లు కూడా ప్రారంభం



సిద్దిపేట(ప్రజాపాలన):డాక్టర్ లు రాసిన పరీక్షలు చేయించుకోవాలంటే ఇకపై సిద్దిపేట జిల్లాలోని పేదప్రజలు వేలకు వేలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని 57 రకాల పరీక్షలు ఉచితంగా ఇక్కడే ప్రాథమిక, అర్బన్ ప్రరిక్షాకేంద్రాలలో చేయించుకోవచ్చన్నారు మంత్రి హరీష్ రావు సిద్దిపేటలో తెలంగాణ డయగ్నాస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ పేద ప్రజలు గతంలో థైరాయిడ్ లాంటి పరీక్షలు చేయించుకోవాల్సి వస్తే హైదరాబాద్ కో లేక కరీంనగర్ కో వెళ్లాల్సి వచ్చేది అన్నారు. ఈ డయగ్నాస్టిక్ సెంటర్ జిల్లా ప్రజలకు వరంగా ఉపయోగపడుతుందన్నారు.జిల్లాలోని ఆరు ప్రధాన ప్రాథమిక ఆసుపత్రిలనుండి ఆరు వాహనాలను సిద్ధం చేశామని ఆయా సెంటర్లలో జరిపిన పరీక్షల ద్వారా నమూనా లు సేకరించి ఆయా వాహనాలలో ఈ డయగ్నాస్టిక్ సెంటర్కు చేరతాయని ఇక్కడ నుండి ఫలితాలు పరీక్ష జరుపుకున్న వ్యక్తి కి,ఆ ప్రాథమిక ఆసుపత్రికి ఆన్ లైన్ లోనే రిపోర్ట్ లు పంపిస్తారన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ లకు ధీటుగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ గవర్నమెంట్ హాస్పిటల్ లను అభివృద్ధి చేశారన్నారు. వచ్చే వారంలో సిటీ స్కాన్ యంత్రం కూడా అందుబాటులో కి వస్తుందన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజల ఆరోగ్యం బాగుండాలని పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు జెడ్పీ చైర్మన్ రోజాశర్మ,మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారిగా హైదరాబాద్ మెట్రోలో గుండె తరలింపు



హైదరాబాద్: తొలిసారిగా హైదరాబాద్ మెట్రోలో గుండెను తరలించారు. జూబ్లీహిల్స్ అపోలోలో గుండె మార్పిడి శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నారు. డాక్టర్ గోఖలే నేతృత్వంలో గుండె మార్పిడి శస్త్రచికిత్స చేయనున్నారు. ఎల్బీనగర్ కామినేని నుంచి జూబ్లీహిల్స్ అపోలోకు గుండెను తరలించారు. నాగోల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు నాన్‌స్టాప్ మెట్రోలో గుండెను తరలించారు. నల్గొండ జిల్లాకు చెందిన 45 ఏళ్ల రైతు బ్రెయిన్‌డెడ్ కావడంతో గుండెను దానం చేసేందుకు రైతు కుటుంబం ముందుకొచ్చింది.

## అవమానించడంలో కేసీఆర్ బాటలోనే ఆ పార్టీ ప్రజాప్రతినిధులు:విజయశాంతి



హైదరాబాద్: అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల ప్రతినిధులకు సీఎం కేసీఆర్ విలువ లేకుండా చేస్తున్నారని.. ఆ ప్రభావమే టీఆర్ఎస్ పార్టీ నేతలపై కూడా పడిందని బీజేపీ నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. టీఆర్ఎస్ నేతల సైతం అణగారిన వర్గాల ప్రజలపైనే కామెంట్స్ చేసే స్థాయికి తెగిస్తున్నారని ఆమె ఫేస్‌బుక్ వేదికగా విమర్శించారు. "అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల ప్రతినిధులైన వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన గతంలోని ఉప ముఖ్యమంత్రులు రాజయ్య, కడియం శ్రీహరి గార్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు విలువ లేకుండా చేసిన అవమానపు ప్రభావమో ఏమో... ఈ రోజు వరంగల్ టీఆరెస్ పార్టీ నాయకులు.... మొత్తం అణగారిన వర్గాల ప్రజల పైనే కామెంట్స్ చేసే స్థాయికి తెగిస్తున్నారు.

మిగతా 3లో..

# కాంగ్రెస్ కు సవాల్ గా ఎమ్మెల్సీ ఎన్నికలు



హైదరాబాద్, ఫిబ్రవరి 2, :పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ కు సవాల్ గా మారనున్నాయి. రెండు చోట్ల అభ్యర్థుల ఎంపికపైనే కాంగ్రెస్ ఇంకా కసరత్తులు పూర్తి చేయలేదు. ఎక్కువ మంది పోటీ పడుతుండటంతో అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్ పార్టీకి కష్టంగా మారింది. దీంతో పార్టీ హైకమాండ్ అభ్యర్థుల ఎంపికకు సీనియర్ నేతలతో స్క్రీనికంగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వివిధ వర్గాల నేతల అభిప్రాయాలను సేకరించిన తర్వాత హైకమాండ్ కు నివేదిక అందిస్తుంది.తెలంగాణలో త్వరలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ స్థానంతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ స్థానానికి ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. వీరిలో కొందరు గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వారు కూడా ఉండటంతో బలంగా లాబీయింగ్ చేస్తున్నారు.ఇక వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థులను నిలబెడతారా? లేదక కోదండరామ్ కు మద్దతిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. కోదండరామ్ కు మద్దతివ్వాలని ఒక వర్గం, అవసరం లేదని మరొక వర్గం కాంగ్రెస్ లో గత కొద్దికాలంగా వాదిస్తూ వస్తుంది. ఇప్పటికే కోదండరామ్ ప్రజల్లోకి వెళుతున్నారు. ఆయనకు మద్దతిస్తేనే మంచిదని సీనియర్ నేతలు సూచిస్తున్నారు. కానీ క్యాడర్ డీలా పడకూడదంటే అభ్యర్థులను నిలపాల్సిందేనని మరికొందరు వాదిస్తున్నారు.నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ హైకమాండ్ ఏడుగురు సీనియర్లతో కూడిన ఒక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో భట్టి విక్రమార్క, జీవన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కుసుమ కుమార్, అజారుద్దీన్, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరందరూ పోటీలో ఉన్న పేర్లను పరిశీలించి అధిష్టానానికి నివేదిక ఇవ్వనున్నారు. అందరి అభిప్రాయాలను తీసుకుని గెలుపు గుర్రాలకే టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హైకమాండ్ చెబుతుంది.

# మయన్మార్‌కు బైడెన్ వార్నింగ్



వాషింగ్టన్,ఫిబ్రవరి 2, : మయన్మార్‌లో ప్రభుత్వాన్ని సైన్యం ఆధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశంపై ఆంక్షలను విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఇటీవల మయన్మార్‌పై ఆంక్షలను ఎత్తివేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆంగ్ సాన్ సూకీ పార్టీ భారీ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సూకీతో పాటు ఇతరులను గృహనిర్బంధం చేసింది. ఐక్యరాజ్య సమితి, బ్రిటన్, ఈయూ కూడా ఈ చర్యను ఖండించాయి.1989 నుంచి 2010 వరకు సుమారు 15 ఏళ్ల పాటు నిర్బంధంలో ఉన్న సూకీ.. సైనిక తిరుగుబాటుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టాలని ఓ లేఖలో సూకీ కోరారు. సైనిక చర్యలు మళ్లీ దేశాన్ని నియంతృత్వంలోకి తీసుకువెళ్తున్నట్లు ఆమె అన్నారు. మయన్మార్‌లో జరుగుతున్న పరిణామాలపై స్పందించిన బైడెన్.. ప్రజల మనోభావాలను సైనిక శక్తితో నొక్కిపెట్టరాదు అని, విశ్వసనీయ ఎన్నికల ఫలితాలను తోసిపుచ్చరాదని అన్నారు. మయన్మార్‌పై ఉన్న ఆంక్షలను ఎత్తివేయడం వల్లే ఆ దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యం వెల్లివిరిసిందని, ఈ అంశాలను మరోసారి పరిశీలిస్తామని, ఎక్కడ ప్రజాస్వామ్యంపై దాడి జరిగితే, అక్కడ ఆ దేశానికి అమెరికా మద్దతుగా ఉంటుందని అన్నారు.

# ఎన్ఆర్‌సీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు:కేంద్రం




న్యూఢిల్లీ ,ఫిబ్రవరి 02, ప్రజాపాలన :దేశవ్యాప్తంగా జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్ఆర్‌సీ)ని తయారు చేయడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. జనాభా లెక్కల కోసం సేకరించే వ్యక్తిగత స్థాయి సమాచారమంతా గోప్యంగా ఉంటుందని పేర్కొంది. నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్‌పీఆర్), జనాభా లెక్కల సేకరణలపై వ్యక్తమవుతున్న భయాలకు సంబంధించి పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసులకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం ఈ హామీ ఇచ్చింది. జనాభా లెక్కల సేకరణలో భాగంగా సేకరించే వ్యక్తిగత సమాచారమంతా గోప్యంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెన్సస్‌లో కేవలం వివిధ పరిపాలనా స్థాయుల్లో సాధారణ సమాచారాన్ని మాత్రమే విడుదల చేస్తామని పేర్కొంది. 2021 జనాభా లెక్కల సేకరణ విజయవంతంగా పూర్తయ్యే విధంగా గతంలో మాదిరిగానే విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపింది. ప్రజలకు సరైన అవగాహన కలిగే విధంగా ప్రచారం చేస్తామని తెలిపింది. జనాభా లెక్కల సేకరణతోపాటు

మిగతా 3లో..



## కోలాట బృందానికి సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు అందజేత



సామినేని ఫౌండేషన్ అమెరికా సహకారంతో మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కోలాట బృందానికి సామినేని ఫౌండేషన్ బాధ్యులు సామినేని ఏకరూప దుస్తులు అందజేశారు నాగేశ్వరరావు తన కుమారుడు ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ తరఫున ఏకరూప చీరలు అందించాలి ఈ చీరలు మాటూరు పేట మాజీ సర్పంచ్ అయిన నెల్లూరు వెంకట్రావమ్మ చేతులమీదుగా అందించారు ఈ కార్యక్రమంలో గడ్డం వాసు, శ్రీధర్, గండ్ర నరసయ్య, వెంకయ్య బాబు, మాదల నరసింహారావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధర్మారెడ్డి వ్యాఖ్యలకు బీజేపీ నాయకులు నిరసన



సారంగాపూర్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలంలో బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. శ్రీరామ మందిరం నిర్మాణం కోసం నిధిసేకరణ అంశంలో భాగంగా పరకాల తెరాస ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచిత వ్యాఖ్యలకు సారంగాపూర్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ శ్రీరామ్ మందిర్ నిధి సేకరణ విషయంలో అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టిన వారిపై వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీటి వెంకటేష్ శాంతయ్య బొమ్మకంటి ప్రమోద్ బద్దెల గంగరాజం మోదిగం మల్లేష్ ఏశాల రాజు కంచర్ల నరేష్ పాలగని మల్లేష్ జంగిలి జగన్ మడ్డి ప్రశాంత్ గౌడ్ మానుక శేఖర్ యాదవ్ తుపాకుల జలందర్ చొప్పరి తిరుపతి సతీష్ రేచపల్లి సతీష్ భూక్య గోపాల్ పతి సంతోష్ ప్రణయ్ శరత్ ప్రశాంత్ రాజు మామిడి రాజు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ సంస్థలో అరుదైన గౌరవం దక్కించుకున్న రాజు రెడ్డి



రాయికల్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): సైకాలజీ, జాతీయత, ఆధ్యాత్మికత అనే మూడు పునాదుల మీద ఏర్పాటై, దేశ వ్యాప్తంగా వేలాది మంది మోటివేషనల్ స్పీకర్ లను, శిక్షకులను తయారుచేస్తుంది ఇంపాక్ట్ సంస్థ. ఈ సంస్థ వారు నిర్వహించే వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలలో రాయికల్ పట్టణానికి చెందిన విస్ డమ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి పాల్గొని ప్రతిభ కనబరిచి నందుకు జనవరి 30, 31 వ తేదీలలో మినర్వా గ్రాండ్ హైదరాబాదులో జరిగిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో పాల్గొని అవకాశం దక్కించుకున్నాడు. అందులో కూడా విశేష ప్రతిభ కనపరచి నందుకు గానూ మోటివేషనల్ స్పీకర్ గా, ట్రైనర్ గా సర్టిఫికెట్ ను ఆ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ గంప నాగేశ్వరరావు రాజురెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రాజు రెడ్డి మాట్లాడుతూ అనతికాలంలోనే మోటివేషనల్ స్పీకర్ గా, శిక్షకుడిగా నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు. మంచి మోటివేషనల్ పబ్లిక్ స్పీకర్ కావాలి అనుకునే వాళ్ళకి, మరియు పాఠశాల, కళాశాలల పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇస్తానని తెలిపారు. ఆసక్తి కలవారు 9490299542 నెంబరులో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ సీనియర్ మోటివేషన్ స్పీకర్స్ శ్యామ్ రాథోడ్, సుబ్బారావు, చంద్రశేఖర్, లవ కుమార్, సునీల్ లు రాజురెడ్డిని అభినందించారు.

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసిన జెడ్.పి.టి.సి ల సంఘం ఉపాధ్యక్షురాలు:బి.సుధారాణి

వెల్గటూర్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): తెలంగాణ రాష్ట్రములో నూతనంగా జడ్.పి.టి.స ల సంఘం ఏర్పాటుచేసిన తరువాత పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాదపూర్వకంగా మంగళవారం జెడ్.పి.టి.సి ల సంఘం ఉపాధ్యక్షురాలు జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం జడ్.ప.టి.సి బి.సుధారాణి రామస్వామి, రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్,తెలంగాణ రాష్ట్ర పంచాయితీ చాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, అశోక్ రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసిన వారిలో ఉన్నారు.



# అల్లీపూర్ గ్రామ సమస్యల పరిష్కారం కోసం " మీతో నేను "

**ప్రజల కష్టసుఖాలలో తాను ఒకడిగా ఉండాలి ఇండ్లపై నుండి వెళ్ళే విద్యుత్ వైర్లను తొలగించాలి " మీతో నేను " కార్యక్రమంలో భాగంగా ధారూర్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ( ప్రజాపాలన ) : ఇండ్లపై అధిక విద్యుత్ ప్రవహించే విద్యుత్ వైర్లను తొలగించాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం " మీతో నేను " కార్యక్రమంలో భాగంగా ధారూర్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో కుశల ప్రశ్నలు వేస్తూ హడపగడపకు తిరిగి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి కల్లాపురం లక్ష్మీ అంజయ్య, గ్రామ సర్పంచ్ కావలి కవిత అంజయ్యలతో కలిసి వీధి వీధి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేనయిన్ రోడ్డు సమీపంలో ఉన్న సుమారు ఏడు ఇండ్ల పై ప్రమాదకర విద్యుత్ వైర్లను తొలగించాలని సూచించారు. గతంలో ఆసరా అతి తక్కువగా వచ్చేవని, నేడు అవి పదింతలు పెరిగాయని వివరించారు. రైతు బంధు, రైతు భీమా తెలంగాణ రాష్ట్రములో తప్ప మరే రాష్ట్రం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డ నుండి చనిపోయే వృద్ధుల వరకు ఏదో ఒక సంక్షేమ పథకం వస్తుందని చెప్పారు. ఇచ్చిన వాటిని మరిచిపోయి, ఇంకా కావాలని అడిగే మనస్తత్వం కలవారు తెలంగాణ వాసులని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అధికారులే స్వయంగా పల్లెపల్లెకు తిరిగి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రైతుబంధు డబ్బులను బ్యాంకు అధికారులు పాత బకాయి కింద జమకట్టుకోరాదని సూచించారు. అంత్యోదయ కార్డు ఒకటే ఉన్నందున వారికి ఆరు కిలోల బియ్యం వస్తాయని వివరించారు. రెవెన్యూ సమస్యలు మీ గ్రామంలో చాలా తక్కువగా ఉన్నాయని ప్రశంసించారు. మరుగుదొడ్లను వంద శాతం నిర్మించుకొని వాడడం వలన పరిసరాల పరిశుభ్రత పాటించడం అభినందనీయం. కూలిన ఇంటి గురించి ఎంఆర్ఒ పరిశీలించి న్యాయంచేయాలని సూచించారు. పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. అల్లీపూర్ గ్రామంలో యాంత్రిక వ్యవసాయం చేస్తుండడంతో ట్రాక్టర్ల సంఖ్య ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. బంగారం తాకట్టు పెట్టి తక్కువ వడ్డీతో నూటికి 75 పైసల చొప్పున వ్యవసాయ రుణాలు పొందవచ్చని అన్నారు. రెండవసారి మక్కజొన్నల పంట ఆలస్యంగా నమోదు చేసుకోవడంతో వారికి బిల్లులు అందలేదని గుర్తు చేశారు. పంటపెట్టుబడికి రెండు కోట్ల రుణాలను రైతులకు అందజేశామని తెలిపారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, ఊరికి బస్సు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కవిత, ఎంపిపి విజయలక్ష్మి, జడ్పిటిసి సుజాత, ఏఎంసి చైర్మన్ రాములు, పిఏసిఎస్ ఛైర్మన్లు సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వీరేశం, పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ రాజు గుప్త, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, వైస్ ఎంపిపి విజయ్ నాయక్, పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మందుబాబుల స్వర్గధామంగా మారిన అశ్వారావుపేట





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో వుండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం ఇప్పుడు మద్యం ప్రియులు మత్తులో చిత్తూ అయ్యే వ్యసన కేంద్రంగా పేరుగాంచింది. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్లోని కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం మద్యం సేవించేందుకు అనువైన ప్రదేశంగా ఉండటంతో తెలంగాణలోని పలు జిల్లాల నుంచి మద్యం ప్రియులు ప్రత్యేకంగా యానాం వెళ్లి వచ్చేవారు.. కానీ ఇప్పుడు సీను మారింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విడతల వారిగా అమలుచేస్తున్న మద్య నిషేధంలో భాగంగా మద్యం ధరల పెరుగుదల, అమ్మకాలపై నియంత్రణ కారణంగా, అశ్వారావుపేటలో వైన్ షాపులను తలదన్నే బెల్ట్ మద్యం దుకాణాలు వందల సంఖ్యలో పుట్టుకురావడంతో, ఆంధ్ర ప్రాంతంలోని మందుబాబులకు అడ్డాగా మారి తెలంగాణ యానాంగా అశ్వారావుపేట ఆవిర్భవించిందని చెప్పుకోవాలి. అశ్వారావుపేట నియోజకవర్గంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాల వెంబడి ఎక్కువ విస్తీర్ణంలో ఆంధ్ర ప్రాంతం సరిహద్దుగా ఉండటమే ఇందుకు కారణం. ఇదే అదనుగా చేసుకొని నియోజకవర్గం కేంద్రంగా నడుపుతూ మద్యం సిండికేట్ ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న తెలంగాణలో అడుగడుగునా మద్యం బెల్టు షాపులు విస్తరింపజేయడంతో మద్యం సేవించడానికి వచ్చే ఆంధ్ర ప్రాంత వాసులతో బెల్ట్ దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాపారం లాభసాటిగా ఉండటంతో అందరూ ఇదే ట్రెండ్ ఫాలో అవుతున్నారు అంటే అతిశయోక్తి కాదు. బడి అని లేదు గుడి అనిలేదు ఎక్కడ చూసినా మద్యం బెల్టు దుకాణమే. ఎందుకంటే ఆంధ్ర లో మందు అధిక ధర ఉన్నప్పటికీ అది అంతగా నిషా ఇవ్వడం లేదని ప్రచారం కూడా ఉండడం తోపాటు, విచ్చలవిడిగా మద్యం సేవించేందుకు అనువైన పరిస్థితులు అశ్వారావుపేట ప్రాంతంలో ఉండడంతో, ఆంధ్ర మందు బాబులు వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి మరి ఫూటుగా మద్యం తాగి వెళుతుంటారు. ఇప్పుడు అశ్వారావుపేట నియోజకవర్గంలో మద్యం బెల్టుషాపులలో నడిచే వ్యాపారం అంతా ఇంతా కాదు, ప్రస్తుతం ఈ వ్యాపారానికి క్రేజ్ ఎక్కువగా ఉండడంతో, మందు బాబులను ఆకట్టుకునేందుకు సరికొత్త సౌకర్యాలతో హైటెక్ స్థాయిలో ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు ఔత్సాహిక నూతన వ్యాపారస్తులు. అశ్వారావుపేట మందుబాబుల వికాస కేంద్రంగా మారడం వెనుక

తెలంగాణ రాష్ట్రానికి ఒకానొక ముఖద్వారం అయిన అశ్వారావుపేట నియోజకవర్గం క్వార్టర్, బీర్ బాటిళ్లతో స్వాగతం పలకడానికి ఇక్కడి మందుబాబుల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే మద్యం సిండికేట్ కృషి ఎనలేనిదని చెప్పకనే చెప్పాలి. మద్యం ఏరులై పారి సిండికేట్ వ్యాపారుల పాలిట సిరులు కురిపిస్తుండడంతో, పాపం వాళ్ళు మాత్రం ఏం చేస్తారు ఎంతో ప్రణాళికబద్ధంగా అశ్వారావుపేటను మందుబాబుల స్వర్గధామంగా మార్చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంచల వారిగా అమలు చేద్దామనుకుంటున్నా మద్యపాన నియంత్రణకు. అశ్వారావుపేట మద్యం సిండికేట్ తూట్లు పొడుస్తూ కోట్లు కూడబెట్టి నల్ల కుబేరుల అవతారం ఎత్తుతున్నారు ఇక్కడి వైట్ కలర్ సిండి కేటుగాళ్ళు. అయితే ఇదంతా ఇక్కడ అధికారులకు మామ్మూళ్లే క్షమించాలి మామూలే. లైసెన్సుడ్ వైన్ షాపులను తలదన్నేలా మద్యం గొలుసుకట్టు దుకాణాలు, సందు గొందుల్లో అడుగడుగున వందలకొలది మినీ బెల్ట్ షాపులు బహిరంగంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న ఇక్కడ అలాంటి తతంగం ఏమీ జరగడం లేదని ముఖస్తుతిగా మళ్ళీ క్షమించాలి ముక్కుసూటిగా వాదించే అధికార యంత్రాంగం అంధ పర్యవేక్షణలో అశ్వారావుపేట మందుబాబుల స్వర్గధామంలా విరాజిల్లుతుంది. ఆసక్తిగొలిపే, ఆశ్చర్యపరిచే అశ్వారావుపేట మద్యం సిండికేట్ సిత్రాలు, విచిత్రాలు మరెన్నో..

## న్యాయమైన డిమాండ్లు నేరవేర్చాలని ఎంపీడీఓ కు వినతిపత్రం ఇచ్చిన జీపీ కార్మికులు



గొల్లపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): తేది 14/10/2019 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఓ నెం 51 ని 2011 జనాభా లెక్కల ప్రకారం రూ 8500 జీతంతో చాలా మంది కార్మికులు వేతనాలను పంచుకునే పరిస్థితి ఏర్పడుతుంది మల్టిపర్పస్ విధానం పేరుతో అన్ని పనులు అందరూ చేయాలని తెలిపిన పిదప రాష్ట్రంలో నైపుణ్యం లేని కార్మికులు ట్రాక్టర్లు నడపడం వల్ల కార్మికులు ట్రాక్టర్ కింద పడి ప్రమాదంలో ఎందరో చని పోవడం జరిగింది కార్మికులకు పని ఒత్తిడి లేకుండా రోజుకు 8 గంటల పని సమయ పాలన అమాలు చేస్తూ ప్రతి ఆదివారం సెలవు మంజూరు జారీ చేయాలని ఎక్కువ పని ఒత్తిడి కారణంగా అనారోగ్యం పాలు అవుతున్నారు, 3/1/2021ప్రకటించిన రూ 2 లక్షల? ఇన్సూరెన్స్ అమలు నోచుకోక ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి.

డిమాండ్స్:

1) కారోబార్ లకు పని ఒత్తిడి తగ్గించాలి ప్రత్యేక హోదా కల్పించాలి,

2)మల్టిపార్పస్ విధానం రద్దు చేయాలి

3)కనీస వేతనం రూ 19000 అమలు చేయాలి

4)కార్మికులందరూ పర్మినెంట్ చేయాలని

5)ఆదివారం సెలవు అమలు చేయాలి

6)పాఠశాలలో మరుగుదొడ్లు కడిగించే జి ఓ 2026 ను రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. కార్యక్రమంలోపాల్గొన్న కార్మికనాయకులు జంగిలిఎల్లయ్య, శాతాల్లమహేష్, దామోదర్, అశోక్,మల్లేశం,లక్ష్మణ్,తిరుపతి, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఎమ్మెల్యేను వెంటనే బర్తరఫ్ చేయాలి:నర్సాపురం రవిందర్ డిమాండ్



గొల్లపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): కులం కుళ్ళు వంతో వమ్మతో వదలలంటే ఇలాంటి అహంకార మాటలు మాట్లాడే వారిని వీరిని ఎవరినైనా చట్ట సభలకు అనర్హులుగా తక్షణమే ప్రకటించాలి. మొన్న రాష్ట్రంలో ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ అమలు చేస్తున్న సందర్భంగా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కి కృతజ్ఞత చెప్పడానికి నిర్వహించిన ఓసి కుల సంఘాల సమావేశంలో చల్ల ధర్మ రెడ్డి రిజర్వేషన్ పై మాట్లాడుతూ దళిత బహుజన కులంలో ఉన్నటువంటి ఉన్నత అధికారులపై అనుచిత వ్యాఖ్యలు ఉద్దేశ్యపూర్వకంగా చేస్తూ అవమాన పరిచి అక్కసు వెళ్లబోసుకున్న పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి ని తెరాస పార్టీ నుండి బహిష్కరించి, ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేసి ఆయన పై ఎస్సీ, ఎస్టి కేస్ నమోదు చేయించి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర అంబెడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగన్నీ గౌరవిస్తానని ప్రమాణము చేసిన ప్రజా ప్రతినిది రాజ్యాంగన్నీ ఉల్లంఘించి దళిత ఉన్నత అధికారుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడం సిగ్గు చేటు అని ఆయన మాట్లాడిన మాటలు అదే వర్గానికి చెందిన వారు కూడా ఖండిచడం స్వాగతించదగ్గ విషయం అని అన్నారు.

# సీఎం కేసీఆర్ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారు

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్లూరి లక్ష్మణ్ కుమార్**



వెల్గటూర్ ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): వెల్గటూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సీ.ఎం కే.సీ.ఆర్ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆయన అన్నారు. మొదటిసారి సీ.ఎం అయిన తర్వాత గ్రామ జ్యోతి మండల జిల్లా స్థాయి అధికారులతో ప్రచారం నిర్వహించి ఆ పథకం ఏం చేశారో తెలియదు అని ఆయన అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉన్న వారైనా సొంత ఇంటిలోనే ఉండి పూర్తి వివరాలు ఇవ్వాలని తీసుకొచ్చారు ఈ సర్వేకె పరిమితమైందని ఆయన పేర్కొన్నారు. రెండోసారి సీ.ఎం అయిన తర్వాత పచ్చదనం పరిశుభ్రత, పల్లె ప్రగతి పథకానికి జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలానికి నియమించి, మండల స్థాయి అధికారులను ప్రతి గ్రామానికి నియమించి ప్రగతిని పరిశీలించారు. ఇప్పుడు పల్లె ప్రగతి పల్లె వికాసం అనే పేరుతో మంత్రి కొప్పుల ఈశ్వర్ పైలెట్ ప్రాజెక్ట్ అని జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులను ప్రజలను నాయకులను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మిషన్ భగీరథ నీరు ఏ గ్రామానికి అందడం లేదు ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన కొమ్ము మల్లేశం ఇల్లు కూలి ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామార్శించని మంత్రి కొప్పుల ఈశ్వర్ అని ఆయన మంత్రి క్రికెట్ మోజులో ఉండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కాలం వేధిస్తున్నారు. మంత్రి అని కనీసం జిల్లాస్థాయి మండలస్థాయి అధికారిని పంపించి పరామార్శించిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు.

చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక శ్రీధర్ లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సర్పంచ్ ఉప సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, సందీప్ రెడ్డి, ముత్తునూర్ ఎం.పి.టి.సి అనుమాల మంజుల, వెల్గటూర్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గొల్ల తిరుపతి, బందెల ఉదయ్, మెరుగు నరేష్, గంద్ర శ్రీకాంత్ రావు, అనుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెరాస మంత్రులు ఎమ్మెల్యేలు క్షమాపణలు చెప్పాలి:తంగళ్ళపల్లి చక్రపాణి, కొమ్ము రాంబాబు

వెల్గటూర్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): వెల్గటూర్ మండల కేంద్రంలో బి.జె.పిమండల శాఖ అధ్యక్షులు తంగళ్ళపెల్లి చక్రపాణి, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం రోజు బి.జె.పి నాయకులు ముఖానికి నల్ల గుడ్డలు కట్టుకొని తాసిల్దార్ కార్యాలయం ముందు మౌన దీక్ష చేపట్టారు. అనంతరం వెల్గటూర్ తహసిల్దార్ కు తె.రా.స మంత్రులు,ఎమ్మెల్యేలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ రామ మందిర నిర్మాణం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా ఉపాధ్యక్షులు రాజారాంపల్లి ఎం.పి.టి.సి గాజుల మల్లేష%శీ%,,జిల్లా కార్యవర్గ సభ్యులు గుంత సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు క్యాతం సుధాకర్,మాజీ మండల. అధ్యక్షులు సంకోజు తిరుమలాచారి, మండల ఉపాధ్యక్షులు వెలిచాల సతీష్, నస్పూరి నరసింహచారి,ప్రధాన కార్యదర్శులు రాయిల్ల రాజమల్లు,జక్కుల శేఖర్, బిజేవైయం మండల అధ్యక్షులు దేవి రవీందర్, కిషాన్ మోర్చా అధ్యక్షులు రావ్ హనుమంత రావు,బుద్దె పోచయ్య, గడ్డం మల్లారెడ్డి,ఎస్సి మోర్చ అధ్యక్షులు న్యాతరి మల్లేష%శీ%, లోక సంతోష్, బండారి గంగాధర్, మేరుగు సుభాష్,ఎనగందుల తిరుపతి, గోపతి జనార్దన్, సంగ వెంకటగిరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌కు నిరసనగా మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన :అఖిల భారత యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి పిలుపు మేరకు మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మధిర మెయిన్రోడ్లో కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అవకాశవాద బడ్జెట్ను ప్రవేశ పెడుతుందని ఇప్పుడు కూడా నాలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రాలకు నిధులు కేటాయించారని దుయ్యబట్టారు. అలాగే మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విభజన హామీల లో భాగంగా పెద్ద ఎత్తున నిధులను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాల్సి ఉండగా రాజ్యాంగబద్ధమైన చట్టాలకు తూట్లు పొడిచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశలకు గండి కొట్టి రాష్ట్రానికి మొండిచేయి చూపించిందని అలాగే తెలంగాణలో నిర్మాణాత్మక మైనటువంటి ఆర్థికాభివృద్ధిపై ఎటువంటి కేటాయింపులు లేకపోగా నిరుద్యోగ పరిష్కారం చూపలేకపోయింది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టి బాబు బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండ య్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత మాల శ్రీనివాసరావు షైక్ జహింగీర్ అంబారుపేట రామారావు ఆవుల కిరణ్ వనమా పిచ్చయ్య కనక పూడి కరుణాకర్ సూర్యదేవర కోటేశ్వర రావు ఆదిమూలం శ్రీనివాసరావు సూర్యదేవర హనుమంతరావు ప్రాన్సెన్ యూత్ కాంగ్రెస్ నాయకులు కందుకూరి నరేష్ మంద వంశీ మాగంటి చంటి మందా బాబు షేక్ ఉద్దండు పొచేపల్లి సురేష్ కత్తి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## అవమానించడంలో కేసీఆర్ బాటలోనే ఆ పార్టీ ప్రజాప్రతినిధులు:విజయశాంతి

(మొదటి పేజీ తరువాయి)

"యథా ముఖ్యమంత్రి... తథా ప్రజా ప్రతినిధి"... సాక్షాత్తూ సీఎం దళిత ఉపముఖ్యమంత్రులను అవమానకరంగా తీసి పక్కన పడేసినప్పుడు... నేను కనీసం అణగారిన వర్గాలకు చెందిన ఉద్యోగులను హేళన చెయ్యకూడదా?... అని అనుకుంటునట్టుంది ఆ వరంగల్ ప్రజా ప్రతినిధి తీరు" అని విజయశాంతి పేర్కొన్నారు.

# పులుమద్ది ప్రభుత్వ పాఠశాలలో వికసించిన విద్యాకుసుమాలు

**కరోనా కష్టకాలంలో ఉత్తమ ప్రతిభ చాటిన మోత్కూరి రుక్మిణి, ఆంచ స్వప్న**
**రెండు సంవత్సరాల సర్పంచ్ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా 25 మంది గ్రామ పెద్దలకు ఘన సన్మానం**
**పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజాపాలన) : కరోనా విజృంభిస్తున్నా ఆత్మ విశ్వాసం కోల్పోకుండా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రత్యేక అభివందనాలని సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి కొనియాడారు. మంగళవారం వికారాబాద్ మండలానికి చెందిన పులుమద్ది గ్రామంలో రెండు సంవత్సరాల సర్పంచ్ పదవీ పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామ పెద్దలకు, పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు నడవకపోయినా పట్టువదలని విక్రమార్కుల్లా కష్టపడి చదివారని ప్రశంసించారు. మోత్కూరి రుక్మిణి 10/10, ఆంచ స్వప్న 9.7/10 జిపి సాధించడం మా గ్రామానికే గర్వకారణంగా ఉందని అన్నారు. ఉత్తమ ప్రతిభ చాటిన వీరికి 10 వేల రూపాయలు బహుమతిగా సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి ప్రకటించడం భవిష్యత్ విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తారని వివరించారు. సర్పంచును ఆదర్శంగా తీసుకున్న వార్డు మెంబర్ గయాజ్ రాబోవు విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు 5 వేల నగదు బహుమతి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ రెండేళ్ళ రాజకీయ పదవీ కాలంలో నాకు అండగా, తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్. గ్రామం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పనిని తుచ తప్పకుండా వ్యయప్యాసాలకు ఓర్చి పనులు కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామపెద్దలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అమృతమ్మ, పంచాయతీ కార్యదర్శి షాహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, సువర్ణ, వార్డు సభ్యులు బోయిని శ్రీనివాస్ ముదిరాజ్, గయాజ్, అంగనవాడీ ఉపాధ్యాయినులు కవిత, మండల రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య, ఎంవిఎఫ్ ఇంచార్జ్ వెంకటయ్య, గ్రామస్థులు బందెల్లి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఆర్సీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు:కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్పీఆర్ ప్రశ్నావళులను విజయవంతంగా దేశవ్యాప్తంగా పరీక్షించినట్లు పేర్కొంది. భారత ప్రజల జాతీయ రిజిస్టర్ తయారీ గురించి ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వంలోని అనేక స్థాయిల్లో స్పష్టీకరించినట్లు వివరించింది. ఎన్పీఆర్, సెన్సస్‌లపై ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ ఆనంద్ శర్మ నేతృత్వంలోని కమిటీ గత ఏడాది ఫిబ్రవరిలో పేర్కొంది. దీనిపై తీసుకున్న చర్యల నివేదికను కేంద్ర ప్రభుత్వం మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. ఎన్పీఆర్‌పై స్పష్టమైన, సరైన సందేశాన్ని ప్రజలకు అందజేసేందుకు 360 డిగ్రీల విధానాన్ని అవలంబిస్తున్నట్లు తెలిపింది. సామాజిక మాధ్యమాలు, ఏవీ, డిజిటల్, ఔట్‌డోర్, ప్రింట్, నోటి మాటలు వంటివాటి ద్వారా ప్రచారం చేస్తామని పేర్కొంది. ఎన్పీఆర్, జనాభా లెక్కలు, 2021లపై తప్పుడు సమాచారాన్ని, వదంతులను ఎదుర్కొనేందుకు సరైన రీతిలో సందేశాలను ప్రజలకు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది. కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో జనాభా లెక్కలు-2021 మొదటి దశను, ఎన్పీఆర్ నవీకరణను, సంబంధిత ఇతర క్షేత్ర స్థాయి కార్యకలాపాలను తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు వాయిదా వేసినట్లు తెలిపింది.

## రక్షణ కోసం.. విదేశాలపై ఆధారపడలేం

(మొదటి పేజీ తరువాయి)

తేజస్ స్వదేశంలో తయారైనది మాత్రమే కాకుండా, దీనికి సమానమైన విదేశీ యుద్ధ విమానాల కన్నా మెరుగైనదని పేర్కొన్నారు. ఇంజిన్ సామర్థ్యం, రాడార్ సిస్టమ్, బియాండ్ విజువల్ రేంజ్ (మిసైల్), ఆకాశంలోనే ఇంధనాన్ని నింపుకోవడం, మెయింటెనెన్స్ వంటి అంశాల్లో తేజస్ ఉత్తమమైనదన్నారు. అంతేకాకుండా దీని ధర కూడా తక్కువేనని చెప్పారు. బెంగళూరులోని యెలహంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ఈ నెల 3 నుంచి 5 వరకు ఏరో ఇండియా షో జరుగుతుంది. ఈ షోలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారు.

# 13 కోట్లతో మూసీ ప్రక్షాళన



హైద్రాబాద్, ఫిబ్రవరి 1,:మూసీకి మళ్లీ జీవం పోయనున్నారు. కాలుష్యం బారినపడి కుదేలవుతున్న నదిని సమూలంగా ప్రక్షాళన చేయనున్నారు. ఈ మేరకు పెద్ద ఎత్తున కసరత్తు ప్రారంభమైంది. పునరుజ్జీవ చర్యల కోసం, సుందరీకరణ పనుల కోసం 13,479 కోట్ల వ్యయంతో జలమండలి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద మొత్తం నదీ పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పథకాలకు కేంద్ర జలశక్తి అభియాన్, జాతీయ నదీ పరిరక్షణ-అభివృద్ధి(ఎన్ఆర్సీడీ) పథకాల కింద 60 శాతం నిధులు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది.మూసీ పునరుజ్జీవానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. జలమండలి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద నదీ పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకు కేంద్ర జలశక్తి అభియాన్, ఎన్ఆర్సీడీ (జాతీయ నదీ పరిరక్షణ, అభివృద్ధి ) పథకాల కింద 60 శాతం నిధులు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే మూసీ ప్రక్షాళనకు పరివాహక ప్రాంతంలో మురుగు శుద్ధి కేంద్రాలు, మురుగు నీటిని ఎస్టీపీలకు మళ్లించేందుకు భారీ ట్రంక్ సీవర్, సబ్‌మెయిన్స్, పైపులైన్ల ఏర్పాటు, సుందరీకరణ పనులు, ఈటీపీల నిర్వహణపై దృష్టి సారించారు. ఇందుకోసం రూ. 13, 479 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మూసీ ప్రక్షాళనకు పరివాహక ప్రాంతంలో మురుగు శుద్ధి చేసే కేంద్రాలు, మురుగునీటిని శుద్ధిప్లాంట్లకు మళ్లించేందుకు భారీ ట్రంక్ సీవర్, సబ్ మెయిన్స్, పైపులైన్లు ఏర్పాటు చేయడం, సుందరీకరణ పనులు చేపట్టడం, మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం, ఈటీపీల నిర్వహణ తదితర పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. మూసీ సుందరీకరణతోపాటు మంజీరా పరివాహక పరిధిలో 2404 కోట్లతో చేపట్టనున్న నక్కవాగు ప్రక్షాళనపై, 2329 కోట్లతో ప్రతిపాదించనున్న కూకట్‌పల్లి నాలా క్యాచ్‌మెంట్ ఏరియా ప్రక్షాళన సాధ్యాసాధ్యాలపై అధికారులు చర్చించారు. ఈ భారీ ప్రక్షాళన పథకాలకు ఎన్ఆర్సీడీ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం సుముఖంగా ఉండడంతో త్వరలోనే వీటికి మోక్షం లభించనుందని అధికార వర్గాలు ఆశిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుపై ఒకట్రెండు రోజుల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్‌తో రాజీవ్ రంజన్‌మిశ్రా సమావేశం కానున్నారని తెలిసింది. అది పూర్తైతే జలమండలి అధికారులు ఢిల్లీ వెళ్లి జలశక్తి అభియాన్ ఉన్నతాధికారులను కలిసి ఈ ప్రాజెక్టు అమలుపై మరింత స్పష్టత తీసుకురానున్నట్లు సమాచారం. ఔటర్ రింగురోడ్డు పరిధిలోని గ్రామాలతోపాటు జీహెచ్ఎంసీలోని నివాస, పారిశ్రామిక ప్రాంతాల నుంచి ప్రతిరోజూ 180కోట్ల లీటర్ల మురుగు మూసీ నదిలో కలుస్తున్నది. ఇందులో కేవలం 70కోట్ల లీటర్లు మాత్రమే శుద్ధి చేసి మూసీలోకి వదులుతున్నారు. మిగిలినదంతా పలు పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, ఇతర నివాస ప్రాంతాల నుంచి శుద్ధి కాకుండానే నేరుగా మూసీలోకి చేరుతుండడంతో నది మురికి కూపంగా మారింది. ఈ కాలుష్యాన్ని నివారించి మూసీని రక్షించేందుకు సరికొత్తగా 65 మురుగు శుద్ధి కేంద్రాల(ఎస్టీపీల)ను నిర్మించనున్నారు. తద్వారా అదనంగా 170 కోట్ల మురుగు శుద్ధి చేసేలా శుద్ధి వ్యవస్థ అందుబాటులోకి రానున్నది. మూసీ పరివాహక ప్రాంతంలో 10, జీహెచ్ఎంసీలోని చెరువుల వద్ద 30, జలమండలి నిర్దేశించిన ప్రాంతాల్లో 5, ఇతర ఎంపిక చేసిన స్థలాల్లో ఎనిమిదింటిని ఏర్పాటు చేయనున్నారు. మూసీ వెంట ఎస్టీపీ నిర్మాణానికి 17.5 హెక్టార్ల ప్రభుత్వం స్థలం అనువుగా ఉందని తేల్చారు. చెరువుల వద్ద 42 చోట్లకుగానూ 70 హెక్టార్ల విస్తీర్ణంలో ఎస్టీపీ నిర్మాణాలకు అనువుగా ఉందని గుర్తించారు.

## మెదక్ లో యదేచ్ఛగా గ్రానైట్ పేలుళ్లు

మెదక్, ఫిబ్రవరి 2, :గ్రామానికి అరకిలో మీటరు దూరంలో బోలుగు బండ(గుట్ట). ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. 12 ఏళ్ల క్రితం రెండున్నర ఎకరాలకు స్టోన్‌క్రషర్ ఏర్పాటుకు లీజుకు తీసుకోని క్రషర్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి క్రషర్‌ను విస్తరించే దిశగా లీజుకు తీసుకున్న వ్యక్తులు నింబంధనలను తుంగలో తొక్కుతూ వ్యాపారాన్ని విస్తరిస్తూ వస్తున్నారు. మైనింగ్ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పేలుడు పదార్థాలను ఇష్టారీతిగా వాడుతుండటంతో ఆ శబ్దాలకు చుట్టు పక్కల ఉన్న పొల్లాలోని బోర్లు కూలుతుండటంతో పాటు పొలాలోకి వచ్చి పడుతున్న రాళ్లు, దుమ్ముతో ఇక్కడ వ్యవసాయం సాగక బీడుగా ఉంచవల్సిన దుస్థితి. అది కాక పక్కనే ఉన్న ఇందిరానగర్ కాలనీలోని ఇళ్ల గోడలు కూడా బీటలు పారుతున్నాయి.స్టోన్ క్రషర్ యజమానులకు నాయకులతో పాటు, అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. రెండున్నర ఎకరాల విస్తీర్ణానికి మైనింగ్ ద్వారా లీజుకు అనుమతి పొందిన సదరు యాజమానులు చుట్టు పక్కల ఉన్న రైతులను నయానో, భయానో బెదిరించి.., నాయకులను మచ్చిక చేసుకోని నాలుగు ఎకరాలకు విస్తరించారు. అధికారులకు లక్షల్లో సొమ్ము ముట్టజెప్పడంతో వీరి వ్యాపారానికి అడ్డు అదుపు లేకుం డా పోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ కంకర వ్యాపారం సాగిస్తున్న వ్యాపారులు మైనింగ్ నిబంధనలను ఏ మాత్రం పాటించడం లేదు.

# ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 03, ఫిబ్రవరి 2020

# కళ్లున్న కబోది కాంగ్రెస్

మాజీకేంద్రమంత్రి చిదంబరం ప్రతి రెండు రోజులకో సారి కేంద్రప్రభుత్వ ఆర్థిక విధానాలపై పాఠాలు చెబుతుంటారు. వ్యవసాయం, ఉపాధి కల్పన, మౌలికసదుపాయాలు, ఆరోగ్యరంగం ఇలా అన్నింటిలోనూ మోదీ ప్రభుత్వం విఫలమైందని హార్వర్డ్‌లో చదివిన ఈ మేధావి ఉపన్యాసాలు ఇస్తుంటారు. ఆర్థికమంత్రిగా ఉన్న కాలంలో పెద్దఎత్తున మనీలాండరింగ్‌కు అవకాశం కల్పించి, ఐఎన్ఎక్స్ మీడియా అనే కంపెనీకి భారీమొత్తంలో విదేశీ నిధులు తరలించడంలో సహాయపడి, తన కుమారుడికి ముడుపులు దక్కేలా చేసిన ఈ మేధావి ఇవాళ తనను మించిన ఆర్థిక నిపుణుడు లేడన్నట్లు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రైతులు, పేదల సంక్షేమం గురించి తమకు తప్ప మరెవరికీ పట్టదన్నట్లు కాంగ్రెస్ మొసలికన్నీళ్లు కార్చడం, దానికి ఈ కుహనా ఆర్థికమేధావి వంతపలకడం, వామపక్షాలు కూడా దానికి గొంతు కలపడం విచిత్రం. భారతీయ జనతాపార్టీ 2019లో తిరిగి అధికారంలోకి రావడానికి కారణమేమిటో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ జరిపిన ఒక అధ్యయనం విశ్లేషించింది. నిరుపేద ప్రజల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపే పథకాల మీద దృష్టి సారించినందువల్లే నరేంద్ర మోదీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగలిగిందని ఈసంస్థ పేర్కొంది. అవినీతి, లీకేజీలకు ఆస్కారం లేకుండా ప్రజలందరికీ ఒకేమొత్తంలో నిధులు చేరేలా చూడడం, లబ్ధిదారులకు సహాయం అందుతోందా లేదా అని పార్టీ కార్యకర్తలు తనిఖీ చేయడం మూలంగా నరేంద్ర మోదీ పథకాలు విజయవంతం అయ్యాయని 'ద ప్రింట్' కూడా ఒక వ్యాసంలో ప్రశంసించింది. ప్రధానమంత్రి ఉజ్జ్వల యోజన, జనధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన వంటి అనేక పథకాల వల్ల అత్యంత వెనుకబడిన గ్రామాల్లో కూడా అభివృద్ధి కనపడుతోందని 'ద స్క్రోల్' మరో వ్యాసంలో ప్రశంసించింది. కొవిడ్%--%19 సమయంలో వలసకార్మికుల కష్టాల గురించి కాంగ్రెస్, వామపక్ష మేధావులు బూటకపు కన్నీళ్లు కార్చారు. కాని బిహార్‌లో బిజెపి అత్యధిక సీట్లు సాధించేసరికి వాళ్ల నోళ్లు మూతపడ్డాయి. వలసకార్మికుల కష్టాలను తీర్చేందుకు మోదీ ప్రభుత్వం గత జూన్‌లో ప్రకటించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్‌యోజన మూలంగా గ్రామాలకు చేరుకున్న కార్మికులందరికీ అయిదునెలల పాటు ఉచితంగా ఆహారధాన్యాలు అందాయి. అంతేకాక గ్రామీణ ఉపాధి పథకం కింద వారందరికీ ఉపాధి లభించిందని వీరిలో ఎంత మందికి తెలుసు? ఈ ఉచిత రేషన్ పథకానికి ప్రభుత్వం రూ. 31 వేల కోట్లు ఖర్చు చేసింది. గ్రామీణ ఉపాధి పథకం కింద ఆస్తుల కల్పనకు కేంద్రం బడ్జెట్‌లో రూ. 50వేల కోట్లు కేటాయించింది. వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే విధంగా వన్ నేషన్%--%వన్ రేషన్ కార్డు పథకం ఇప్పుడు 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు అవుతున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థలో దళారులకు అవకాశం లేకుండా అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నడిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ వ్యవసాయరంగానికి రుణసహాయం ప్రతి ఏటా పెరుగుతూనే ఉన్నది. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 13 లక్షల కోట్లకు పైగా వ్యవసాయ రుణాల కోసం కేటాయిస్తే, సోమవారం కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈ రుణాల లక్ష్యాన్ని రూ. 16.5 లక్షల కోట్లకు పెంచారు. పశుపోషణ, పాడి, మత్స్యపరిశ్రమకు ఎక్కువ మొత్తంలో రుణాలు అందించడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే నిధిని 33 శాతం పెంచి రూ. 40వేల కోట్లు కేటాయించారు. సూక్ష్మ నీటిపారుదల నిధికి రెట్టింపు నిధులు, అంటే రూ. 5వేల కోట్లు కేటాయించారు. వ్యవసాయ మౌలికసదుపాయాల నిధి ద్వారా సహాయం పొంది తమ సదుపాయాలను మెరుగుపరచుకునేందుకు మార్కెట్ కమిటీలకు అవకాశం కల్పించారు. అన్ని వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరను ఉత్పత్తివ్యయంలో ఒకటిన్నర రెట్లు పెంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. 2013-%--%14లో యుపిఏ హయాంలో రైతుల నుంచి వరి సేకరణకు ప్రభుత్వం రూ. 63,928 కోట్లు ఖర్చు పెట్టగా 2020%--%-21లో మోదీ ప్రభుత్వం రైతులకు రూ. 1,72,752 కోట్లు చెల్లించింది. యుపిఏ హయాంలో గోధుమల కోసం రూ. 33,874 కోట్లు రైతులకు చెల్లించగా, అది ఇప్పుడు రూ. 75,060 కోట్లకు పెరిగింది. ఇవాళ దేశంలో కార్మికులు ఏ పని చేసినా ఈఎన్ఐ కింద కనీసవేతనం చెల్లించాల్సిందేనని మోదీ ప్రభుత్వం స్పష్టం చేసింది. మరి ఎవరు పేదప్రజలు, రైతుల పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారో చిదంబరం చెప్పగలరా? యుపిఏ హయాంలో గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని జాతీయ సాంపిల్ సర్వే నివేదికలు అధ్యయనం చేసిన వారెవరికైనా అర్థమవుతుంది. యుపిఏ ప్రభుత్వ విధానాలు పూర్తిగా ధనికులకు అనుకూలంగా ఉన్నాయని, పేదలకు, సంపన్నులకు మధ్య అగాధం పెరిగిపోయిందని సిపిఐ(ఎం) నేత ప్రకాశ్ కారత్ 2009 ఎన్నికలకు ముందు తమ పార్టీ ఎన్నికల ప్రణాళిక విడుదల సందర్భంగా విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం బలహీనపరిచిందని ఆయన ఎత్తి చూపారు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ విధానాలు రైతులకు వ్యతిరేకంగా, సంపన్నులకు అనుకూలంగా ఉన్నాయని, యుపిఏ ప్రభుత్వం రైతుల వెన్నెముక విరిచేసిందని సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ 2010లో గుంటూరులో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ విమర్శించారు. యుపిఏ హయాంలో రైతును అనాథను చేసి, పెద్ద కంపెనీలకు ప్యాకేజీలు ఇచ్చారని ఆమె ఆరోపించారు. దేశంలో వరదబాధితులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేకపోయాయని ఆమె అన్నారు. ఇవే వామపక్షాలు ఇప్పుడు కాంగ్రెస్‌తో చేతులు కలుపుతూ మోదీని రైతువ్యతిరేకిగా అభివర్ణిస్తున్నాయి. చిదంబరం హయాంలో గ్రామీణ పేదరికం తీవ్రంగా పెరిగిపోయిందని, 50శాతం మంది శిశువులు గ్రామాల్లో పోషకాహారం లేక మరణిస్తున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య కార్యక్రమ సంస్థ (డబ్ల్యుఎఫ్‌పి) 2009లో తన నివేదికలో పేర్కొంది. ఆహారధాన్యాల ద్రవ్యోల్బణం యుపిఏ హయాంలో 12శాతం వరకు పెరిగిపోయిందని ఎత్తిచూపింది. స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రాథమిక ఆరోగ్యం, సమతుల్యమైన ఆహారంతో కూడిన పోషకాహార భద్రత ప్రతి మనిషికీ అవసరమని స్వామినాథన్ వంటి వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పారు. మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఈ రంగాలకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటిని అధిగమిస్తూ వచ్చింది. ఒకవైపు గోదాముల్లో ఆహార ధాన్యాలు ముక్కిపోతుండగా మరోవైపు వేలమంది ప్రజలు ఆకలితో మరణిస్తున్నారని యుపిఏ ప్రభుత్వ హయాంలోనే సుప్రీంకోర్టు విమర్శించిన విషయం మరిచిపోకూడదు. అదే యుపిఏ ప్రభుత్వం రోజుకు రూ. 22.50 లభిస్తే పేదరికం లేనట్లే అని ప్రకటించిన విషయం చరిత్రపుటల్లో నమోదైంది. రోజుకు రూ. 22.50తో దేశంలో ఏ పేదవాడైనా జీవించగలడా, ఇవేమి లెక్కలు అని బిజెపి నాడు పార్లమెంట్‌లో తీవ్రంగా విమర్శించింది. మనదేశం నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందింది. ప్రతి నిమిషానికి 18 మంది భారతీయులు దారిద్ర్యం నుంచి బయటపడుతున్నారు. 2005లో దేశంలో పేదరికం 54.7 శాతం ఉండగా, అది ఇప్పుడు 17శాతానికి తగ్గిపోయిందని, కరోనా పరిస్థితుల్లోనూ భారత ఆర్థికవ్యవస్థ కోలుకుంటున్నదని ప్రపంచబ్యాంకు తన సమీక్షలో పేర్కొంది. బడ్జెట్‌లో మౌలికసదుపాయాల కల్పనకు, ఆరోగ్యరంగానికి కనీవినీ ఎరుగని రీతిలో నిధులు కేటాయించడం వల్ల దేశ ఆర్థికప్రగతి పుంజుకునేందుకు వీలు కలిగిందని నిపుణులు భావిస్తున్నారు. మరి మహా ఆర్థికమేధావి చిదంబరం, ఆయన అనుయాయులు, వామపక్షీయులు మాత్రం ఇంకా తమ ప్రభుత్వం కొనసాగుతున్నదని భావిస్తూ దేశంలో లేని చీకటి గురించి భ్రమిస్తున్నారు. వారు ఆ చీకటిలోనే ఉంటే మంచిది. మోదీ సారథ్యంలో కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగురేఖలు ప్రసరించిన విషయం వారు ఏనాటికీ గ్రహించలేరు.

# తాకట్టు+వేలంపాటలు+అప్పులు=కేంద్ర బడ్జెట్

కేంద్ర ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి ముాడుముక్కల్లో చెప్పుకోవాలంటే ఇది ఆస్తుల వేలం, తనఖాలు, అప్పుల మయంగా తేల్చవచ్చు. గత నాలుగైదేండ్లుగా ఆర్థిక వ్యవస్థ అధోగతి పాలవుతుందన్న విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బడ్జెట్ వివరాలు, రిజర్వు బ్యాంకు విడుదల చేసే పద్దుల వివరాల్లో గానీ, ఆర్థిక సర్వేలో కానీ ఈ సంక్షోభం భావన కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. ఎట్టకేలకు కాకిపొడిస్తే రాచపుండు పగిలినట్లు కోవిద్ దెబ్బకు మన ఆర్థిక వ్యవస్థ అసలు రంగు బట్టబయలవుతోంది. బడ్జెట్ ఉపన్యాసంలో ఆర్థిక మంత్రి ఓ వాస్తవాన్ని అంగీకరించారు. ఇప్పటి వరకు భారత దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభం మన స్వయంకృతాపరాధమన్నదే ఈ వాస్తవం. "ఇప్పటి వరకు భారత ఆర్థిక వ్యవస్థలో ఉన్న సంక్షోభానికి దేశీయ కారణాలే ప్రధానమైతే నేడు ఎదుర్కొంటున్న సంక్షోభం ప్రపంచ వ్యాప్త స్వభావం కలిగిందని" ఒప్పుకున్నారు. ఇదే విషయాన్ని పలువురు ప్రముఖ ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తుంటే ఇప్పటి వరకు పెడచెవిన పెట్టిన కేంద్రం నేడు బాహాటంగా ఒప్పుకోవటం విశేషమే. పన్ను ఆదాయం పద్దులు గమనిస్తే పాలకవర్గ పక్షపాతం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా గడచిన ఆర్థిక సంవత్సరంలో సంపాదించాలనకున్న ఆదాయం 24,23,020 కోట్లు. కోవిడ్ పుణ్యమా అంటూ ఈ పద్దులో సుమారు ఐదు లక్షల కోట్ల రూపాయల లోటు ఏర్పడింది. అంటే ప్రభుత్వం పన్నుల ద్వారా ఆశించిన ఆదాయంలో ఐదు లక్షల కోట్ల రూపాయలు రాలేదు. ఈ మేరకు ప్రభుత్వ బడ్జెట్ లోటు పెరగాలి. బడ్జెట్ లోటు పెరగటం అంటే అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడి దృష్టిలో "శుభకార్యానికి వెళ్తూ పిల్లిని చంకన బెట్టుకున్నట్టన్నమాట". అంటే ఏ దేశంలో ద్రవ్య లోటు అధికంగా ఉంటే ఆ దేశంలో లాభాల రేటు తక్కువగా ఉంటున్నదన్నది ద్రవ్య పెట్టుబడి సూత్రం. గుడిలోకి వెళ్లినా చిత్తం చెప్పుల మీదనే అన్నట్లు ఎంతగా జాతీయత, స్వదేశీ రాగం తీస్తున్నా పాలకవర్గం చిత్తం విదేశీ పెట్టుబడులపైనే ఉంటుంది. అందుకే వారి ముందు అంతా ఆరోగ్యంగానే ఉన్నామన్న ఫోజు పెట్టడానికి ఈ లోటును వివిధ రూపాల్లో సర్దుబాటు చేసుకుంటూ ఉంటాయి ప్రభుత్వాలు. పన్నుల ఆదాయం ద్వారా వచ్చే లోటులో ప్రత్యేకించి పరిశీలించాల్సిన అంశం ప్రత్యక్ష పరోక్ష పన్ను ఆదాయాల పొందిక. 2021 మార్చితో ముగుస్తున్న ఆర్థిక సంవత్సరానికి కార్పొరేట్ పన్ను ద్వారా (పధానంగా కంపెనీలు చెల్లించే పన్నులు) ఆశించిన ఆదాయంలో రూ. 2,35,000 కోట్ల మేర గండి పడింది. పన్నేతర ఆదాయంలో మరో 1,78,479 కోట్ల రూపాయలు గండిపడింది. ఈ రెండు కలిపితే రూ. 4,13,479కోట్ల లోటు. ఈ లోటు పూడ్చుకోవటానికి కేంద్రం అనుసరించిన విధానం పరోక్ష పన్నులు. ప్రత్యేకించి కేంద్రం విధించే ఎక్సైజు పన్నులు రెట్టింపు చేసేసింది. ఫలితంగా యూనియన్ ఎక్సైజు సుంకం ద్వారా రూ. 2,67,000ల కోట్లు వసూలవుతుందనుకున్న ఆదాయం ఏకంగా రూ. 3,61,000 కోట్లు వసూలైంది. అంటే ఈ ఒక్క సంవత్సరమే పెట్రోలియం ఉత్పత్తులపై అదనంగా విధించిన పన్నుల ద్వారా ప్రజలపై లక్ష కోట్ల రూపాయల భారాన్ని మోపిన వాస్తవాన్ని కేంద్ర బడ్జెట్ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ బడ్జెట్‌లో మరో ఆందోళనకర కోణం మార్కెట్ రుణాలు. గడచిన ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ. 5,40,869 కోట్ల మేర మార్కెట్ రుణాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ కరోనా నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయాలకు గండి పడటంతో పనిలో పనిగా 10లక్షల కోట్ల మేర మార్కెట్ రుణాలు సమీకరించింది. వచ్చే ఏడాది మరో రూ. 917707 కోట్ల మేర మార్కెట్ రుణాలు సమీకకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను దిగ్విజయంగా నడిపించి దాని పై వచ్చే పన్నుల ద్వారా పరిపాలన సాగించటం లేదు. అధోగతి పాలైన ఆర్థిక వ్యవస్థను ఏ ట్టా లె క్కిం చ లే క రుణసమీకరణలతో వబ్బం గడుపుతోందని చెప్పటానికి ఈ వివరాలు చాలు. మరో ప్రమాదకరమైన అంశం ప్రభుత్వ రుణాలు. అంటే ప్రజలు వివిధ రూపాల్లో వివిధ మార్గాల్లో దాచుకున్న సొమ్మును ప్రభుత్వం తన అవసరాలకు, ఆర్థిక వ్యవస్థ అవసరాలకు వినియోగిస్తూ ఉంటుంది. అయితే ప్రజలు ఇలా దాచుకునే సొమ్ము సహజంగా ఏ స్కీమ్‌ల రూపంలోనో ఉంటుంది. అంటే ఐదేండ్లకో పదేండ్లకో వేసే ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలోనో, లేదా ప్రావిడెంట్ ఫండ్ రూపంలోనో ఉంటాయి. ఇటువంటి ప్రజా పొదుపు సాధనాల నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలు దిమ్మతిరిగే స్థాయికి చేరుకుంటున్నాయని బడ్జెట్ పత్రాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారమే 2016 మార్చి నాటికి రూ. 59,69,968 కోట్లుగా ఉన్న ప్రభుత్వ రుణాలు 2021 మార్చి నాటికి రూ. 1,03,19,213 కోట్లకు పెరిగాయి. అంటే గత నాలుగేండ్లల్లో ప్రభుత్వం అదనంగా చేసిన అప్పులు సుమారు యాభై లక్షల కోట్లు. వచ్చే సంవత్సరానికి మరో 35లక్షల కోట్ల మేర అప్పు చేయటానికి సిద్ధంగా ఉన్నట్టు ఈ లెక్కలు తెలియ చేస్తున్నాయి. ఈ అప్పు అంతా ఐదేండ్ల తర్వాతనో, పదేండ్ల తర్వాతనో తీర్చాల్సిన అప్పే. అంటే ఇప్పుడు తాను చేసే ఖర్చులకు తన ఆర్థిక వ్యవస్థ వైఫల్యాలను అధిగమించాలంటే రాబోయే ప్రభుత్వాలు కూడా ఇదే మార్గాన ప్రయాణం చేయక తప్పని పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తోంది.



ప్రత్యామ్నాయ రాజకీయ ఆర్థిక విధానాల కోసం పని చేస్తున్న వారంతా గమనించాల్సిన విషయం ఇది. ఈ స్థాయిలో దీర్ఘకాలిక రుణాలతో పాటు తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చుకోవటానికి ప్రభుత్వ ఆస్తులు కుదవ పెట్టడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలు తెగనమ్మటం ఓ ముఖ్యమైన మార్గంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. దానికనుగుణం గానే రానున్న కాలంలో ప్రభుత్వ ఆస్తులు కుదువ పెట్టే వ్యవహారాలు చూడటానికి ఎస్సెట్ మానిటైజేషన్ విభాగాన్ని ప్రారంభించనున్నన్నారు. అంటే ఏ ప్రభుత్వ ఆస్థిని ఎంత కాలం కుదవ పెట్టి ఎంత మొత్తం అప్పు తీసుకోవచ్చో, దాని కోసం రూపొందించే ఒప్పందాలు ఎలా కుదుర్చుకోవాలి, ఎలా అమలు చేయాలి అన్న విషయాలు ఈ విభాగం పర్యవేక్షిస్తుంది. దాంతో ఆగక గుండెలు చీల్చి చూసినా తమకు ప్రయివేటు పెట్టుబడి ప్రయోజనాలే కనిపిస్తాయని చెప్పే క్రమంలో వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన మూడు నాలుగు రంగాల్లో మినహా మిగిలిన రంగాల్లోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకానికి పెట్టనున్నట్టు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం విస్తరిస్తూ ఉండటంతో ఇప్పటికే గత రెండు మూడేండ్లుగా కేంద్ర ప్రభుత్వం ఎంతగా ప్రభుత్వ రంగ సంస్థల వేలం పాట వేస్తున్నా కొనుగోలు దారులు దొరకటం లేదు. దాంతో ఈ వేలం పాటలు మరింత ఆకర్షణీయంగా మార్చటానికి వీలుగా కొత్త కొత్త ఆఫర్లు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక సామాజిక రంగాలకు కేటాయింపుల విషయానికి వస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బతికించే రంగాలు, పనులకు సంబంధించిన నిధులు లక్ష కోట్ల మోతాదులో ప్రకటించినా ఇది ఐదారేండ్ల కాల వ్యవధిలో ఖర్చుయ్యేవి కనుక ఆయా రంగాలకు ఇప్పటికిప్పుడు ఒరిగిపడేదేమీలేదు. వాక్సిన్ వితరణ కోసం 35వేల కోట్ల రూపాయలు కేటాయించనున్నామని ప్రకటించటం ఒక్కటే గుడ్డిలో మెల్ల. అయితే ఈ సొమ్ముతో ప్రజలకు ఉచితంగా వాక్సిన్ అందుబాటులోకి తెస్తారా, లేక రాయితీ ధరలతో అందుబాటులోకి తెస్తారా లేక వాక్సిన్ ఉత్పత్తికి పురమాయించిన కంపెనీలకు ఉత్పత్తి ఆధారిత రాయితీగా పంచుతారా అన్న వివరాలు మాత్రం బడ్జెట్‌లో లేవు. చివరిగా వ్యవసాయ రంగంలో మౌలిక వసతులు కల్పించటానికి అయ్యే ఖర్చు కూడా ప్రత్యేక సెస్ ద్వారా వసూలు చేయాలని నిర్ణయించింది. కరువు, కోవిడ్ కాలంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఉపాధి హామీ చట్టం గురించి గానీ, ప్రభుత్వం హామీ ఇచ్చిన పట్టణ ప్రాంత ఉపాధి హామీ పథకం గురించి కానీ ప్రస్తావన లేకుండానే బడ్జెట్ ప్రసంగం ముగిసింది. ఏతావాతా చూస్తే ఈ బడ్జెట్ ఉన్న కొద్ది పాటి ప్రభుత్వ ఆస్తుల అమ్మకానికి రోడ్ మాప్ వేసేదిగా ఉంది తప్ప ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించటానికి ఉపకరించేదిగా లేదు.

**- కొండూరి వీరయ్య**
**సెల్: 9871794037**

# గజ్జెల కనక మా లచ్చిమి!

ఆఫీస్ నుండి ఇంటికి వచ్చి బడ్జెట్ పై చర్చలు చూస్తూ ఆలోచిస్తూ పడుకున్నా. నిద్ర పట్టేసిందిలా వుంది స్వప్నాలు మొదలైనాయి. గందరగోళంగా వాతావరణం. అరుపులూ కేకలూ.. దూరంగా ఓ ఆకారం. స్పష్టంగా లేదు కానీ ఓ స్త్రీ అని తెలుస్తుంది. ఆమె కూర్చున్న ఆశనం ఓ కలువ పూవు లా వుంది. ఎవరామేఅ?? సరిగా కనపడట్లేదు! నిర్మలమ్మా?? సూర్యాకాంతమా... చాయాదేవా?? ! దగ్గరకు వెల్తున్నాను.. చుట్టూ ఎంతో మంది రక రకాల వేషాల్లో, ప్రతి ఒక్కరి చేతిలో ఏవో వున్నాయి, గోతాలు లాగా పెద్ద పెద్ద సంచులు ! నేను ఇంకా ముందుకు పోతున్నాను అక్కడక్కడా పరిచయస్తులు కనబడుతున్నారు. చిరు నవ్వు నవ్వి ముందుకు పోతున్నాను. కాస్తా ముందుకు పోయె సరికి ఇంకా బాగా తెలిసిన ముఖాలు .... కొన్ని అసలు తెలియని ముఖాలూ %ొా%అరే ఈయన్ని ఎక్కడో చూసినట్టుంది...?మెహుల్ చోక్సీ, షుమారు 7000 కోట్లు ఎగ్గొట్టి విదేశాల్లో కులుకుతున్న గీతాంజలీ జెం స్ అధినేత. ఇదిగో ఈయన ఆ పిడతమొహం, వెకిలి నవ్వూ ఎవరబ్బా??? ఆ గుర్తొచ్చింది నీరావ్ మోడీ ,పంజాబ్ నేషనల్ బ్యాంకును ముంచేసి దాదాపు రూ. 12,700 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడింది ఇతనే. అక్కడ అమ్మాయిలతో జల్సా చేస్తూ సిగరెట్ తాగుతున్నది? ఇంకెవరు మన మాల్యా మాయ్య. అరే ఇక్కడ మన సుజనా చౌదరి గారూ ఇక్కడే వున్నారు. రాత్రే %ూదీచీ% చానల్లో బడ్జెట్ ని తెగమెచ్చుకొన్నారు అప్పుడే ఇక్కడికి వచ్చేసారేంటి? భలే భలే అనుకుంటూ ముందుకెతుంటే అంబానీ గారు, ఆదానీ గారు కూడా కూర్చుని వున్నారు. ఈయనెవరూ? గడ్డలేసుకొని తెనె సీసాల్లో బెల్లం పాకం వేస్తున్నాడు? మన రాందేవ్ బాబా లావుంది. పక్కన నువ్వులనూనె సీసాలు కూడా వున్నై, అంటే త్వరలో పతంజలీ నువ్వులనూనె అమ్ముతాడన్నమాట... అందుకె ఈ మధ్య పత్రికల్లో నువ్వులనూనెతో మొటిమలు మాయం అన్న వార్తలొస్తున్నాయి.. . సీన్ అర్థం కాట్లేదు మెల్లగా నడుచుకుంటూ వెల్తున్నాను. అప్పుడు చూసా నామెను గండాలన్నీ దాటుకొని దగ్గరకు వెల్లి.. నిజమే లచ్చిమిదేవే అచ్చు మన %--ఖ =% విజయ లా వుంది. కళ్లు మిరమిట్లు గొలిపే వజ్ర వైఢుర్యాలు ధరించి వుంది. బంగారు కిరీటం, వడ్డాణం, దండ వంకీలు... బోలెడు నగలు. ఎలామోస్తుందో ఈ బరువంతా ?? ఎంతొ ప్రశాంతంగా వుంది ఈమె ముఖం? అలా చిరునవ్వుతో వెలిగిపోతుంది. అసలా నవ్వు ముఖం చూస్తే కష్టాలు మరిచిపోవచ్చేమో. ఎవరో తల క్రింద చెయ్యి పెట్టుకొని నిద్ర పోతున్నాడు, ఈమే ఆయన కాల్లు అదేపనిగా పిసుకు తుంది. దగ్గరకు వెళ్ళా. ఎం నాయనా కులాసాయేనా ? పొంగిపోయాను! ఊ! అన్నాను. అక్కయా ! ఎవరితనూ ? ఏమైంది? ఎందుకలా కాళ్ళు పిసుకుతున్నావూ? అడిగా..! ఈయన విష్ణుమూర్తి నాయనా ఒకటా, రెండా.. పద్నాల్గు లోకాలు తిరిగి తిరిగీ ఆ ట్రాఫిక్కూ గత్రం తప్పించుకొని ఇంటికొచ్చి ఇదిగో ఇలా వాలిపోయి కాల్లు పిసక మంటారు. యుగ యుగాలుగా ఇదే తంతనుకో విసుక్కుంది. అయ్యో అక్కా ఎంత కష్టమొచ్చింది? ఈ కర్రా డితో ? నువ్విక్కడే ఇలా కాల్లొట్టుకొని వుండిపోతే కోటానుకోట్ల మంది భక్తులేమైపోతారు? నీ అనుగ్రహమంతా చికటి కొట్లలో వుండిపోతే ఎలా? గాలీ నీరూ వెలుగులా అందరికీ సమానంగా అందాల్సిన నీ అనుగ్రహం ఇలా బందీ అయిపోతె ఎలా కాస్త ఆవేశంగా అడిగా. నువ్విలా రేయింబవల్లూ కాల్లొత్తుతూ కూర్చోకుండా ఆయనకి ఏ అల్లోపతీ డాక్టర్కో, హోమియో పతీ డాక్టర్కో, అయుర్వేద డాక్టర్కో చూపించాలి లేకపోతే ఏ విరమాచనేని భోజనమో పెట్టాలి, మా రాందేవ్ బాబా దగ్గర బోల్డు మందులుంటాయి. మా మంతెన గారి దగ్గర ప్రత్యామ్నాయ భోజనాలు వాటి వివరాలు బోల్డున్నాయి లేక పోతే ఆ సురాపానం గత్రా బంద్ చేసి ఓ నాల్రోజులు గోవు ది ప్రయత్నించు .. అన్ని తగ్గిపోతాయి సలహా కూడా ఇచ్చా. మెల్లగా కాల్లు ప్రక్కాకు తప్పించి ఎం చెప్ప మంటావ్ తమ్ముడూ! ఇంతదూరం వచ్చి అడిగావ్ కాబట్టి చెబుతున్నా.. నన్నెక్కడ రానిస్తున్నారు తమ్ముడూ? ఎక్కడికక్కడే బందించెస్తున్నారు. అదిగో అటు చూడు వాల్లని గురుతు పట్టావా?? చూసాను ... అందరు తెలియదు గాని కొందరు త్జెలుసు... అదిగో ఆయన అంబానీ గారు, ఈయన ఆదానీ కదు, ఆ ప్రక్క నున్నది నీరవ్ మోడి, ఇయనేమో మాల్య.. ఆయన చోక్సీ , బలే బలే మన సుజనా చౌదరి కూడా ఇక్కడే వున్నారే! చాల మంది వున్నారు వాల్ల చేతిలో ఆ తాలాలేంటి అక్కా? లాకరు తాళాలు తమ్ముడూ , వాటితోనే నాన్ను బందించీ మీబొటివారిని చేరుకోనివ్వడం లేదు. పాపం ఢిల్లీలో రైతుల ఉద్యమం వంద రోజులకు దగ్గర పడుతుందా?? ఆత్మహత్యలు చేసుకొంటున్న రైతులకు అండగావుండమని మన సిస్టర్ ధన లక్ష్మి కి రికమెండ్ చేద్దమన్న కుదరనివ్వడం లేదు . తన గోడు వెల్లబోసుకుంది. మరిలాగ ఎంతకాలం ఈ భాగ్య వంతుల చేతుల్లో బందీ తనం? బావగారిని ఆ కాల్ల నొప్పు ల సంగతి ఆ ప్రక్కన పెట్టి తుప్పట్టిపోయిన్ ఆ విష్ణు చక్రాన్ని వాడమను... లేక పోతే మా రాఫెల్ విమాణం లా పీక్కోలేక చావాలి. ... పన్లో పని మా వేతన జీవుల ఇక్కట్లు కూడా చూడక్కా , పైసలు చాలక .. మింగ లేక ..కక్కలేక అన్నట్టుంది మా పరిస్తితి. ఎవరో కాలింగ్ బెల్ కొడుతున్నారు ... మెలకువ వచ్చేసింది. తలుపు తీస్తే ఎదురుగా టైలర్ అప్పరావ్ . ఈడింకేం కట్ చేస్తాడో ?

**శరత్!**

## దివ్యాంగులు స్థిర ఆదాయాన్ని పొందాలి:జిల్లా మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ అధికారిణి కేతావత్ లలిత కుమారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ( ప్రజాపాలన ) : దివ్యాంగుల ఉపాధి పునరావాసం కోసం ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ అధికారిణి కేతావత్ లలిత కుమారి మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. స్వయం ఉపాధి లో రాణించాలని సూచించారు. ఉపాధి పునరావాస పథకం లో భాగంగా జిల్లాలోని దివ్యాంగులు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు సేవా వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. స్థిరమైన ఆదాయాన్ని పొందేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి పదవ తేదీ లోపు దివ్యాంగులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వెబ్ సైట్ ఫర్ డిజేబుల్డ్ లోన్స్ హెచ్ టిటిపిఎస్ టిఎస్ఒబిఎంఎంఎస్. ఈజిజి.జిఒవి.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. మరిన్ని వివరాల కోసం వికారాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## రైతుల సమస్యల పరిస్కారం కోసమే రైతువేదికలు




జన్నారం , ఫిబ్రవరి 2, ప్రజా పాలన :రైతుల సమస్యలను ఎవ్వటికవ్వుడు పరిష్కరించుకోవచ్చని ముఖ్య ఉద్దేశం తో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు వేదికలను నిర్మించ తలపెట్టారని ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని దేవుని గూడా గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదికను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తాము వేసే పంటల దిగుబడులు గురించి, చెరువులు , పురుగుల మందుల గురించి చర్చించు కోవడంలో ఈ రైతు వేదికలో ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజన రవీందర్రావు జెడ్ పి టి సి ఎర్ర చంద్రశేఖర్ దేవుని గూడా సర్పంచ్ శిరీష మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ బుచ్చన్న భరత్ కుమార్ చైర్మన్ రమేష్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజా రామ్ రెడ్డి గొట్ల రాజేష్ యాదవ్ రైతులు పాల్గొన్నారు.

## ˜ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు చేపట్టిన శీలం ఇందిర



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో తెలుగు ఉపన్యాసకురాలిగా పనిచేస్తున్న శీలం ఇందిర తాజాగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లా లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు నియమించబడి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, సిఎల్పి నేత భట్టి విక్రమార్క, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కళాశాల ప్రిన్సిపల్ ఏ. ఎల్ .ఎన్ శాస్త్రి ,సహ ఆచార్యులు కావూరి రవికుమార్, కమలాదేవి , కార్యాలయ సిబ్బంది సి. హెచ్ రవి కుమార్, పుణ్యవతి లు ఇందిరకు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్చి 1 నుంచి 15 వరకు పోరుగర్జన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రజాపాలన : సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈరోజు కొత్తగూడెం SCCWU (I F T U) రీజియన్ కమిటీ సమావేశం కొత్తగూడెం ఆఫీసులో %చీ%. సంజీవ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు . డి ప్రసాద్పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఈ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం భారం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో లాభాలకు కారకులైన ఈ కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అని ముఖ్యమంత్రి హామీ ప్రకారం కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1 నుండి మార్చి 15 వరకు కు రీజన్ సదస్సులు%దీఖుఅప్త్ర% కమిటీ సమావేశాలు డిపార్ట్మెంట్లో జనరల్ బాడీ లు సంతకాల సేకరణ GM ఆఫీస్ ధర్నాలు మార్చి 1 నుండి 15 వరకుగోలేటి నుంచి మణుగూరు వరకు పోరుగర్జన ఉంటుందని తెలియజేశారుపై కార్యక్రమాలను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు విజ్ఞప్తి చేశారుఈ సమావేశంలో కొత్తగూడెం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు %చీ%.సంజీవ్. %ఙాఖ%. యాకుబ్ షావలి. ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి. గుర్రం పుష్ప రాజు చంద్రశేఖర్ జాన్ అశోక్ సతీష్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.




# రాజేశ్వర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి:కందాల





పాలేరు కూసుమంచి ఫిబ్రవరి 2 ప్రజాపాలన : ఖమ్మం జిల్లా: కూసుమంచి మండలం పాలేరు లో వరంగల్ ఖమ్మం నల్లగొండ అ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూకెసిఆర్ సిఎం అయిన తర్వాత అన్ని రంగాల్లో రాష్ట్రం అబివృద్ధి జరుగుతుందని బంగారు తెలంగాణ సాధన కోసం మనందరం కలిసి శ్రమించాలి తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మనం కొంచెం కష్టపడాల్సి ఉంటుంది.పాలేరు నియోజకవర్గం నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మనందరం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీ ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేను రాజకీయ ఓనమాలు ఖమ్మం జిల్లాలోనే దిద్దుకున్న ఈ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలతో నాకు అవినాభావ సంబంధం ఉంది. దేని కోసమైతే తెలంగాణ ఏర్పడిందో వాటన్నింటిని సాదించుకునే దానిలో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. పాలేరులో భక్తరామథాను ప్రాజెక్ట నిర్మించుకొన 75 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నాం.వచ్చే సంవత్సర కాలంలో ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరానికి నీరు అందిస్తాం.భారత దేశంలో ఉచితంగా 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.బిజెపి నాయకులు తెలంగాణ ప్రభుత్వం పై జాగ్రత్తగా మాట్లాడాలి.బిజెపి పాలిత రాష్ట్రాలు బికారి రాష్ట్రాలలు తెలంగాణ కాదు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉంది. రాష్ట్రంలో 1.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.14, 800 కొత్త కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సన్నాహా సమావేశం, పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ భాలసాని లక్ష్మీ నారాయణ,, రాష్ట్ర విత్థనాబివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బేబి స్వర్ణ కుమారి, డిసిసిబి డైరక్టర్ ఇంటూరి శేఖర్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ మరికంటి ధనలక్ష్మి, డిసిఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివానరావు, కూసుమంచి జడ్పీటీసీ ఇంటూరి బేబి, ఎంపిపిలు వజ్జా రమ్య, తేజావత్ శ్రీనివాన్, బోడా మంగీలాల్, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, చాట్ల పరుశురాం తదితరులు పాల్గొన్నారు

# సినిమా షూటింగ్లో జన్నారం విద్యార్థినిలు





జన్నారం ఫిబ్రవరి 2 ప్రజా పాలన :మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఓ సినిమా షూటింగ్లో జన్నారం మండలం చెందిన నటరాజ కళా క్షేత్రానికి చెందిన విద్యార్థినిలు పాల్గొని నృత్య ప్రదర్శన చేసినట్లు కళాక్షేత్రం నిర్వాహకురాలు నర్మదా గౌడ్ తెలిపారు. హీరో సంపూర్ణేష్ బాబు నటిస్తున్న ఈ సినిమాకు రచయిత నిర్మాత తైదల బాపు ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## బీజేపీ నాయకుల నిరసన ర్యాలీ



రాయికల్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన): రాయికల్ లో మంగళవారం బీ జే పీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య రామయ్య గుడి గురించి నిధి సేకరణ గురించి టి.ఆర్.ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న నాయకులకి నిరసనగా ర్యాలీ చేస్తున్నామని,టి.ఆర్. ఎస్ నాయకులు హిందూ దేవుళ్ళనీ హిందూమనోభావాలను. కించపరుస్తూ,హిందువుల సహనాన్ని పరీక్షిస్తున్నారని అన్నారు.ఇక నైనా తప్పుడు కూతలు మానుకొని రామ మందిర నిర్మాణంలో భాగస్వాములు కావాలని లేకుండా విమర్శలు చేస్తే హిందూ సమాజం తగు బుద్ధి చెపుతుందని హెచ్చరిస్తూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కల్లేడ ధర్మపురి మండల అధ్యక్షులు అన్నవేని వేణు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సురతాని భాగ్య, బీ.జె.వై.ఎం పట్టణ అధ్యక్షుడు చిలివేరి ప్రవీణ్,పట్టణ మండల నాయకులు అశోక్ జీ,గోపాల్ జి,మల్లేష్ యాదవ్, కుర్మా మల్లారెడ్డి,రమేష్ రెడ్డి,శ్రీనివాన్,శ్రీకాంత్ రెడ్డి,రామ్, సురేష్,రాజేష్,సతీష్,శంకర్, సంజీవ్.వంశీ,జ్ఞానేశ్వర్,నరేష్,రామకృష్ణ, పాల్గొన్నారు..

# గ్రామ పంచాయితీ సిబ్బందితో పాఠశాలల మరుగుదొడ్లు కడిగిస్తే విధులు బహిష్కరిస్తాం

### తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్



మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన :ఫిబ్రవరి 1 నుండి 9,10 తరగతులకు పాఠశాలలు పునప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దశవారిగా లాక్ డౌనను ఎత్తివేసే సూచనలు కనివిస్తున్నాయి. భవిష్యత్ లో అన్ని తరగతుల వారికి పాఠశాలలను నడిపించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నదిలి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాఠశాలలోని మరుగుదొడ్డు శుభ్రపర్చడానికి గ్రామపంచాయితీ సిబ్బందిని కేటాయించాలని సర్పంచులకు లేఖ రాస్తున్నారు. అనేక జిల్లాల్లో ఎంపిడిఓలు గ్రామపంచాయతీ సిబ్బందిలో కొందరికి మరుగుదొడ్లు శుభ్రపర్చే డ్యూటీలు కేటాయించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కింది స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు సిబ్బందికి బలవంతపు డ్యూటీలు చేస్తున్నారు. లిగ్రామపంచాయితీ సిబ్బందితో పాఠశాలలలి లిమరుగుదొడ్డలు కడిగించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణలి గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ మెమో నెం: 2026ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటి నుండి ఆనేక పోరాటాలు నిర్వహిస్తున్నది ఆ మెమోను విరమించాలనే ఉద్యోగుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. కరోనా కాలంలో తాత్కాలిక మెమోను 2026 అమలు చేయకుండా నిలుపుదల చేసిన ప్రభుత్వం, నేడు దాన్ని అమలు చేయాల్సిందేనంటూ పట్టువడుతున్నది. బలవంతంగా పంచాయితీ సిబ్బందితో మరుగుదొడ్లు కడిగించే ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో పని చేస్తున్న సిబ్బంది అందరూ విధులు బహిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మరుగుదొడ్లు కడిగించాలనే లినిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియుజిల్లాఉపాధ్యక్షులుశీలం.నరసింహారావు ఆధ్వర్యంలో ఈరోజు మధిర ఎంపిడిఓ కుడుముల విజయ భాస్కర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారులి, మరియులి లిఫిబ్రవరి 12న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి చేపట్టాలని పిలుపునిస్తున్నాము. అన్ని కేటగిరిల ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో లో గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి షేక్ సైదులుసిఐటియు నాయకులు వడకంటి మురళిలిలిశీలం పుల్లారెడ్డి రొంపి మల్ల గ్రామపంచాయతీ అటెండర్, మాటూరు రామారావులి లిదెందుకూరులి లిగ్రామ పంచాయతీ అటెండర్లి,దోర్నాల కృష్ణలి లిదెందుకూరు గ్రామపంచాయతీ అటెండర్.షేక్. అల్లా బక్షి. కాజీ పురం గ్రామ పంచాయతీ సిబ్బంది ,సిహెచ్ శేషగిరి నక్కలలి లిగరుబు గ్రామ పంచాయతీ సిబ్బంది, బంక . జక్రయ్య, ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ సిబ్బంది, భూక్య. బాలు దేశినేని పాలెం గ్రామ పంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీటీసీ అశ్విని



రాయికల్, ఫిబ్రవరి 02 (ప్రజాపాలన):రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాయికల్ జడ్పీటీసీ సభ్యురాలు జాదవ్ అశ్విని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కరోనా ప్రభావంతో విద్యావ్యవస్థకు తీరని నష్టం జరిగింది అన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో సంభాషించి బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో నీటి సరఫరాకు ఒక బోరు మోటారు కావాలి అని ఉపాధ్యాయులు కోరగానే వెంటనే స్పందించిన జడ్పిటీసీ బోరుమోటర్ మంజూరు చేయిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అజారుద్దీన్, తెరాస మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్,నాయకులు మోత్కురి చిన్న కిష్టగౌడ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి మినప పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేతలు, మరియు వ్యవసాయ శాఖ అధికారులు

మల్లరం లోని మిర్చి మినప పంటలను అధికారులు, శాస్త్రవేతలు పరిశీలించి మిర్చి లో ఎండతెగులు, కాయ మచ్చ తెగులు గుర్తించడం జరిగింది మినుము లో బూడిద రంగు తెగులు గుర్తించడం జరిగిందని అని వాటి నివారణ కు రైతులకు పలు పిచికారీ లు చేయాలని రైతులు కు తెలిపారు ఈ కార్యక్రమంలో %ఒఎతీఖ ఎజఎ% శాస్త్రజ్ఞులు డాక్టర్ హేమంత్ గారు,డా రవి కుమార్ గారు,ఖమ్మం %ఖఙఖ% అనిత గారు మధిర %ప్తశీ% వేణు గారు,%ఖ౧ ౧అఎ% శ్రీనివాసరావు, మల్లరం క్లస్టర్ వంశీకృష్ణ,సర్పంచ్ ఉపేందర్ గారు, కో ఆర్డినేటర్ రామకృష్ణ, మరియు రైతులు పాల్గొనా్రను



## అమరుల ఆకాంక్షలకై కోదండరాం ను గెలిపిద్దాం:జిల్లా అధ్యక్షులు డోలి



మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం ప్రజాపాలన: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామం మరియు పరిసర ప్రాంతాల్లో పర్యటించి పట్టభద్రులైన ఓటర్లను ప్రొ. కోదండరాం గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా %జీూ% జిల్లా అధ్యక్షులు డా. డోలి సత్యనారాయణ గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను చాటి చెప్పడానికి సర్ గెలుపు అనివార్యమవుతుందని అన్నారు. ప్రజా సమస్యల పై పూర్తి అవగాహన కలిగి, ప్రజా ఉద్యమాలకే జీవితాన్ని అంకితం చేసిన, నిబద్ధత కలిగిన కోదందరాం గారిని చట్టసభలకు పంపడం ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరుల ఆకాంక్షలకై కోదండరాం సార్ గెలువు అవసరమని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి సుధాకర్,ఎడ్ల శ్రీను, భాస్కర్, కిరణ్,డేవిడ్, పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి

## కోటమర్పల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 ( ప్రజాపాలన ) : కోటమర్పల్లి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అన్నారు. మంగళవారం వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని మర్పల్లి మండలానికి చెందిన కోటమర్పల్లి గ్రామ సర్పంచుగా రెండు సంవత్సరాల పదవీ కాలం పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నానని వివరించారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి పనులలో చేదోడు వాదోడుగా నిలుస్తారని ఆశిస్తున్నాని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య పరిష్కారం కాకపోయినా నా దృష్టికి తేవాలని కోరారు. నా పదవీ కాలం పూర్తయ్యే వరకు కోటమర్పల్లి నుండి చిట్టెంపల్లి తండా వరకు గల రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు భగీరథ ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపి రంజిత్ రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ల సహకారంతో పట్టు వదలని విక్రమార్కుడిలా రోడ్డు సమస్యను తీర్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. కోటమర్పల్లి గ్రామ ప్రజల ఐకమత్యాన్ని నిరూపించేందుకు నాకు తోడుగా రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల నాయకులు అందరూ పాల్గొని గ్రామ సర్పంచ్ ను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజిరెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు రాచయ్య, రఘుపతి రెడ్డి ,అనంత్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్లు, మాజీ విఆర్ఓ కృష్ణయ్య, చాపల జైహింద్ రెడ్డి, రాహుల్, రవి, వెంకటేశం, పుల్లమ్మ, నర్సమ్మ, వార్డు మెంబర్లు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు నర్సింహా, నేతాజీ యూత్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణాగౌడ్, శ్రీశైలం, మహేష్ రెడ్డి, సచిన్, జుట్టు కృష్ణయ్య, రమేష్ గౌడ్, పాషమియా, తహసీన్, నజీర్, జిలాని, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం అందజేత




మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన :మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్ 14వ అంగన్వాడి సెంటర్ లో ఈరోజు బాలింతలకు, పిల్లలకు పోషక ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడి ద్వారా ప్రభుత్వం అందించే బలమైన ఆహారాన్ని ప్రతి ఒక్క బాలింత, పిల్లలకు సరిపడ ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి టీచర్ కు,ఆయాకు సెంటర్ ను శుభ్రంగా ఉంచి పౌష్టికాహారం అందేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ భక్తులపై అనుచిత వ్యాఖ్యల పై క్షమాపణ చెప్పాలి

పాలేరు నేలకొండపల్లి ఫిబ్రవరి 2 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా. నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్. పార్టీ. ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలో పి ఎస్ ఆర్ విగ్రహం నుంచి సాయిబాబా మందిరం వరకు నిరసన ర్యాలీని చేయడం జరిగింది హిందువుల మనోభావాలను కించపరిచేలా రామ భక్తులు సేకరించే నిధుల గురించి బీజేపీ నాయకుల పై అక్కసుతో విషం కక్కుతున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు క్షమాపణలు చెప్పాలని వారు కూడా నిజమైన రామ్ భక్తులైతే వారు కూడా రామమందిర నిర్మాణం లో భక్తిశ్రద్ధలతో భాగస్వాములు కావచ్చు కానీ వి హెచ్ పి వారితో కలిసి బి జె పి వారు కానీ నీ ఏ పార్టీకి చెందిన వారైనా కలిసి నిధి సేకరణ లో భాగస్వాములు కావచ్చు అని ప్రతి హిందువుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయటం ప్రధాన కర్తవ్యమని టిఆర్ఎస్ పార్టీ వారు ఎం ఐ ఎం పార్టీకి బయపడి ఇ మైనార్టీ ఓటు బ్యాంకు కోసం హిందువులను ప్రతిసారి కించపరుస్తూ అవమానపరుస్తూ మాట్లాడి వారి మిత్రపక్షమైన ఓవైసీ సోదరులకు సంతృప్తిపరిచే విధంగా హిందువులని హేళన చేయటం పరిపాటిగా మారిందని ఇదంతా సీఎం కేసీఆర్ కాబోయే యువరాజు కేటీఆర్ కనుసన్నల్లోనే జరుగుతుందని యావత్ హిందూ సమాజం గ్రహించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ డిమాండ్ చేసినారు బీజేపీ నాయకుల పై పోలీసుల సమక్షంలో దౌర్జన్యం చేసినా చోద్యం చూస్తూ కూర్చున్నారని పోలీస్ అధికారులను అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా పోలీసులు వ్యవహరించటం సరికాదని బిజెపి కార్యాలయంపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారు అతి త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలు ద్వారా చదువుకున్న యువత తగిన బుద్ధి చెబుతారని ఈ నిరసన కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గారి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారి పిలుపు మేరకు ప్రతి మండల కేంద్రంలో చేయడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ జిల్లా నాయకులు కోటి హనుమంతరావు భవనాశి దుర్గారావు మన్నే కృష్ణ రావు రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు షరీపుద్దీన్ మీగడ గోపి వంశీ రాధాకృష్ణ శివ అన్నం మర్రి శివ మరికొందరు రామ భక్తులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి



మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన : కేంద్ర బడ్జెట్ లో విస్మరణకు గురైన విద్యారంగం: మడుపల్లి లక్ష్మణ్ Aisf ఖమ్మం జిల్లా అధ్యక్షులునిన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించింది. అరకొర కేటాయింపులు మాత్రమే జరిపిందని AISF ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఒక్క ప్రకటనలో తెలిపారు.మాట్లాడుతూ మొత్తం బడ్జెట్ లో విద్యారంగం వాటా గత సంవత్సరం 3.26 %కాగా అది ఈ బడ్జెట్లో 2.67%కి తగ్గింది. గత సంవత్సరం మొత్తం విద్యా రంగానికి 99 వేల 311 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో అది 93,225 కోట్లకు తగ్గింది. దీనిలో ప్రధానంగా పాఠశాల విద్యకు 54874 కోట్లు (గత బడ్జెట్ లో 59,845 కోట్లు) కేటాయించగా, ఉన్నత విద్యారంగానికి 38 వేల 351 కోట్లు (39 వేల 466 కోట్లు) కేటాయించారు.పాఠశాల విద్యలో %చీవీమీ% కు 350 కోట్లు (373 కోట్లు), ఆపరేషన్ డిజిటల్ బోర్డు కు ఒక కోటి( 25 కోట్లు), కేంద్రీయ విద్యాలయాలకు 6,800 కోట్లు (5516 కోట్లు), నవోదయ విద్యాలయాలకు 3800 కోట్లు (3300 కోట్లు), %చీజజు=% కి 500 కోట్లు (300 కోట్లు), నేషనల్ ఎడ్యుకేషన్ మిషన్ కు 31,300 కోట్లు( 38 860 కోట్లు), సమగ్ర శిక్ష కు 31,300 కోట్లు (38,860 కోట్లు), ఉపాధ్యాయ విద్య కు 250 కోట్లు (110 కోట్లు), మధ్యాహ్న భోజనానికి 11500 కోట్లు (11000 కోట్లు) కేటాయింపులు జరిగాయి. దీనిలో ప్రధానంగా సమగ్ర శిక్ష ద్వారా దేశవ్యాప్తంగా పాఠశాల విద్యకు కేంద్రం అందించనున్న నిధులలో భారీగా ఏడు వేల కోట్లకు కోత విధించింది. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10 శాతం విద్యారంగానికి కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్నా బడ్జెట్లో విద్యారంగం వాటా ఏ ఏటికాయేడు కుంచించుకుపోతూ 2.67% కు తగ్గడం కేంద్రానికి విద్యా రంగం పట్ల ఉన్న వివక్షతకు అర్థం పడుతున్నది. అని అన్నారు.

## బీజేపీ మధిర పట్టణ కమిటీ ఆధ్వర్యములో నిరసన



మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన :మొన్న తెరాస %ఎశ్రీఖ% ధర్మారెడ్డి గారు, శ్రీ రాముడి పై మరియు రామా భక్తుల పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తముగా నిరసన కార్యక్రమాలు చేయటము జరుగుతుంది, ఇందులో బాగంగా శ్రీరాముని చిత్ర పటము తో బీజేపీ కార్యకర్తలు, శ్రీరాముని, పై అనుచిత వ్యాఖ్యలు చేసిన,%ఎశ్రీఖ% ధర్మారెడ్డి, గారు తక్షణము క్షమాపణలు చెప్పాలని, అలాగే రామా భక్తులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తి వెయ్యాలి డిమెండ్ చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సాంబశివరావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు బియ్యవారపు రామకృష్ణ,పగడాల నాగేంద్రబాబు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు, మాదిరాజు, సాయిరామ్,కోనా నరసింహారావు తదితరులు పాల్గున్నారు.

## మధిర పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గా తుళ్లూరి యామిని



మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన :మధిర పట్టణానికి చెందిన తుళ్లూరి యామిని ని బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గా నియమిస్తూ బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుంచం మల్లేశ్వరి నియామక పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా తుళ్లూరి యామిని మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గా నియమించినందుకు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ ఉప్పల శారద, మహిళా మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారులి. నాకు ఈ పదవి రావటానికి సహకరించిన రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిలువేరు సాంబశివరావు, బిజెపి జిల్లా కార్యదర్శి మరసకట్ల స్వర్ణాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, బిజెపి మధిర పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా బిజెపి నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు, కోనా నరసింహారావు, దోసపాటి వెంకట నాగ సోమేశ్వరరావు గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మధిర పట్టణంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలియ జేశారులి. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బొడ్డు సరిత, గాలి కనకదుర్గ గార్లు పాల్గొన్నారు. వీరి నియామకం పట్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారులి

## గుట్టలు, కొండలను, మైనింగ్ భూములను కాపాడాలినీ వినతి

బాలాపూర్ : ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం చెరువు కుంటల పరిరక్షణ సమితి అధ్యక్షులు సభ్యుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో భూముల మైనింగ్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల కు వినతి పత్రం సమర్పించారు. పరిరక్షణ సమితి అధ్యక్షులు బాల్ నింగని జంగయ్య మాట్లాడుతూ ..... బాలాపూర్ మండల పరిధిలోని బాలాపూర్ గ్రామంలో సీలింగ్, మైనింగ్ భూముల సర్వే నెంబర్లు 85 సర్వే నెంబర్ నుండి వరుసగా 100 వరకు (85,86,87,88,89100) దాదాపు మూడు వందల ఎకరాలు కొండలు, గుట్టల రూపంలో వ్యాపించి (యు ఎల్ సి) అర్బన్ లాండ్ సీలింగ్ , మైనింగ్ చరిత్రాత్మకంగా ఉన్నాయి. ఇలాంటి భూముల యందు రియల్ ఎస్టేట్ వ్యాపారులేన కొందరు వ్యక్తులు కొండలు గుట్టలను బ్లాస్టింగ్ పేల్చి గుట్టల భూమిని చదును చేసి, ప్లాట్లు గా ఏర్పాటు చేసి అమ్మేస్తున్నారు. బ్లాస్టింగ్ చేసే టప్పుడు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొండలు గుట్టలు సీలింగ్, మైనింగ్ భూముల యందు అక్రమంగా అమ్ముకుంటున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని. మూడు వందల ఎకరాలు కలిగిన భూములను పరిరక్షించగలరని కోరుతూ బాలాపూర్ మండల అయినటువంటి ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లామని అయినా, ఎమ్మార్వో ఎలాంటి చర్యలు తీసుకోలేదు...? స్థానిక నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు స్థానిక ఎమ్మార్వో తో కుమ్మక్కయ్యారని ప్రజలు అంటున్నారు. ఫిర్యాదు చేసిన వారినీ బెదిరిస్తున్నారు. యు ఎల్ సి గుట్టలు కొండలు మైనింగ్ భూములను ప్రకృతి సిద్ధంగా వెలసినటువంటివి వాటిని కాపాడగలరని వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా రాష్ట్ర గనుల భూగర్భ శాఖ డైరెక్టర్ కు బాలాపూర్ ఎమ్మార్వో కు బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ లకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెరువు కుంటల పరిరక్షణ అధ్యక్షులు బాల్ నింగాని జంగయ్య, ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె శ్రీ రాములు, పగడాల ఉమేష్, గడ్డం కుమార్, ఇబ్రహీం అంజయ్య, బోర్ర లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు





మధిర, ఫిబ్రవరి 02, ప్రజాపాలన :పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్, డైనింగ్, కిచెన్ ను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారుఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు కరోనా జాగ్రత్తలతో వసతులు కల్పించాలని, మాస్కులు శానిటైజర్ లు వాడే విధంగా చూడాలని, డైనింగ్ విషయంలో వండేటప్పుడు, పెట్టేటప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల విషయంలో మరింత జాగ్ర త్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చితారు నాగేశ్వరరావు,ఎం డి ఓ విజయ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ షమీం,ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రావు శ్రీనివాస రావు, మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కనుమూరి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నం సెట్టి అప్పారావు, సిరిపురం మాజీ సర్పంచ్ చావా వేణు,కోనా నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మధిర మండల యువజన అధ్యక్షులు అబ్బూరి రామన్,వాసు తదితర ముఖ్య నాయకులు స్కూల్ సిబ్బంది హాజరయ్యారు.

# జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 2, :తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టనున్నారు. కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేసిన తర్వాత ఆయన కొంత కాలం విశ్రాంతి తీసుకుంటారని సమాచారం. అనంతరం ఆయన ఢిల్లీ వేదికగా దేశ రాజకీయాలపై దృష్టి పెడతారంటున్నారు. కేటీఆర్ కు ముఖ్యమంత్రి పదవి ఖాయమయిపోయింది. ముహూర్తం ఎప్పుడనేదే తేలాలి. కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేసిన తర్వాత కొన్ని రోజుల పాటు కేసీఆర్ ఫాం హౌస్ లో విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారు.ఇటీవల కేసీఆర్ కొంత అస్వస్థతకు గురయ్యారు. వైద్యులు కూడా ఆయనను కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రోజువారీ పాలనలో భాగంగా కేసీఆర్ వత్తిడిని ఎదుర్కొంటుండటంతో ఆయన మరింత అనారోగ్యానికి గురయ్యే అవకాశముందని కుటుంబ సభ్యులు కూడా భావిస్తున్నారు. అందుకే కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేసి తాను పార్టీ వ్యవహారాలను చూసుకోవాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.కొంతకాలం విశ్రాంతి తీసుకున్న అనంతరం కేసీఆర్ ఢిల్లీకి వెళతారంటున్నారు. కేసీఆర్ గతంలోనే ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. అనేక రాష్ట్రాలు తిరిగి ముఖ్యనేతలను కలసి వచ్చారు. కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా ఫెడరల్ ఫ?రంట్ ను ఏర్పాటు చేయాలని భావించినా అది సాధ్యం కాలేదు. అయితే ఈసారి దానిపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందే దీనికి ఒక రూపం తేవాలని కేసీఆర్ భావిస్తున్నారు.బీజేపీకి ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ రోజురోజుకూ ఉనికిని కోల్పోతుంది. యూపీఏలో కూడా ఇప్పుడు ఏ పార్టీ కలసేందుకు ఇష్టపడటం లేదు. అందుకే తృతీయ ప్రత్యామ్నాయం అవసరమని కేసీఆర్ భావిస్తున్నారు. ఢిల్లీలోనే ఉండి ప్రధాన పార్టీల నేతలను కలసి తన వద్ద ఉన్న రూట్ మ్యాప్ ను కేసీఆర్ వివరించనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జాతీయ రాజకీయాలను చూసుకుం?టూనే రాష్ట్రంలో పార్టీకి డైరెక్షన్ ఇవ్వాలన్నది కేసీఆర్ ఆలోచనగా ఉంది.

# భారీగా అబ్కారీ ఆదాయం



హైదరాబాద్, ఫిబ్రవరి 2, : జనవరి నెలలో రాష్ట్రంలో రూ. 2,633 కోట్ల లిక్కర్ సేల్స్ జరిగాయి. 32 లక్షల కేసుల ఐఎంఎల్(ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్), 27 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గ్రేటర్ పరిధిలోనే ఎక్కువగా సేల్స్ జరిగాయి. రంగారెడ్డి?1, 2 డిపోల పరిధిలో రూ.350 కోట్లు, మేడ్చల్ ?1,2 డిపోల పరిధిలో రూ.294 కోట్లు, వరంగల్ అర్బన్, రూరల్ డిపోల్లో రూ.281 కోట్లు, నల్గొండ డిపోలో రూ.241 కోట్ల చొప్పున లిక్కర్ అమ్ముడైంది. గతేడాది జనవరిలో రూ. 2,143 కోట్ల మద్యం అమ్మకాలు జరుగగా.. ఈ జనవరిలో రూ. 490 కోట్లు అదనంగా.. మొత్తం రూ. 2,633 కోట్ల ఆదాయం సమకూరింది.2020 మార్చి 22 నుంచి సుమారు రెండు నెలలపాటు వైన్ షాపులు బంద్ కావడంతో ఖజానాకు రూ.4 వేల కోట్ల వరకు నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం లిక్కర్‌పై20 శాతం వరకు రేట్లు పెంచడంతో సర్కారుకు మస్తు ఆదాయం సమకూరుతోంది. 2020?21 ఆర్థిక సంవత్సరంలో ఆబ్కారీ శాఖ ద్వారా సర్కారుకు రూ. 22,380 కోట్ల ఆదాయం వచ్చింది. 2019?20లో రూ.17,010 కోట్ల మద్యం విక్రయించారు. 2020?21లో మాత్రం రూ. 5,370 కోట్ల ఆదాయం అదనంగా వచ్చింది. డిసెంబర్‌లో ఆల్ టైం రికార్డుగా రూ. 2,764 కోట్ల ఇన్ కం వచ్చింది.

# కమ్యూనిష్టులు ఇప్పుడు ఏం చేయాలి?



కమ్యూనిష్టుల త్యాగాల గురించి, నీతి నిజాయితల గురించి, నిస్వార్థత గురించి తక్కువ చేసి చెప్పేవారు సమాజంలో బహు అరుదు. మూడు నాలుగు దశాబ్దాల క్రితం వరకు ప్రజలకు తెలిసిన రాజకీయ పార్టీలు కాంగ్రెసు, కమ్యూనిష్టు పార్టీ లే. కాంగ్రేసు పోతే కమ్యూనిష్టులు అధికారంలోకి వస్తారని హొఅంతా బావించే వారు. కాని ప్రస్థుతం ఆపరిస్థితి దరిదాపుల్లో లేదని అభిమానులంతా ఆవేదన పడుతున్నారు. ఈ సందర్భంగా 1920 దశకంలోహొసంఘ్ పరివార్ మరియు కమ్యూనిష్టు ఉద్యమాలు ప్రారంభం. ఒక్కసారి వీటి క్రమాన్ని పోల్చి చూద్దాం.భారతీయ జనతా పార్టీ వయసు 40 సంవత్సరాలు. బిజెపికి ముందున్న %=ూా% ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీ వయసు 70 సంవత్సరాలు. బిజెపి, జనసంఘ్ పార్టీలకు మాతృక అయిన ఆరెస్సెస్ వయసు 100 సంవత్సరాలు.హొమార్క్సిష్టు సిద్దాంతం, రష్యా సోషలిస్టు విప్లవ ప్రభావంతో 1920లో పుట్టిన భారత కమ్యూనిష్టు పార్టీకి 100 సంవత్సరాలు అయింది. బీజేపీ రోజు రోజుకి ఎదిగి అధికారాన్ని సంపాదించుకుంది. 300పైగా సీట్లు సంపాదించుకొని, అధికారంలోకి వచ్చింది. కాని కమ్యూనిష్టులు ఒకనాడు బిజెపి కంటే ఎంతో పెద్ద సంఖ్యలో పార్లమెంట్ సభ్యులు కలిగి వుండి ఈ రోజు మూడు నాలుగు సీట్లకు పరిమితమయ్యారు. ఇలా దిగ జారడానికి కారణాలెతకాల్సి వుంది. కమ్యూనిష్టుల పొరపాట్లు ఏమిటి? కమ్యూనిష్టులు చేసిన రెండు పొరపాట్లే బిజెపి ఎదగడానికి కారణమయి వుంటాయని బావించాల్సి వుంటుంది.

అవి:- 1. భారతసమాజాన్ని అంచనా వేయడంలో కమ్యూనిష్టుల చేసినపొరపాటు. సామాజిక న్యాయ ప్రాదాన్యత గుర్తించక పోవడం. 2.కమ్యూనిష్టు పార్టీచీలి పోవడం. చీలికలుపేలికలై ప్రజలలో విశ్వాసం కోల్పోవడం.

భారతీయ సమాజం పట్ల అంచనా..

కమ్యూనిష్టు నాయకుల్లో అత్యధికులు సమాజాన్ని కూడా లోతుగా అధ్యయనం చేస్తుంటారు. కాని రష్యా, అమెరికా, చైనాలగురించి అధ్యయనం చేసినంత భారతీయ సమాజం గురించి చేయలేదని పిస్తోంది. భారతీయ సమాజ ప్రత్యేకతలు గుర్తించ లేదు. భారత సమాజ ప్రత్యేక వైరుధ్యాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఆర్థిక వైరుధ్యాల చుట్టే తిరిగారు. అందువలననే మనువాద/బ్రాహ్మణీయ వ్యవస్థ కెతిరేక పోరాటానికి తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోలేదు.

అందులో భాగంగానే బౌద్దాన్ని %శీషఅ% చేసుకోకపోవడంగా పరిగణించవచ్చు. మనువాద, బౌద్ధ ప్రవంతుల మద్య జరిగిన, జరుగుతున్న వైరుధ్యాన్ని గుర్తించలేదు, ప్రస్థుత పాలకవర్గాల కుల వ్యతిరేక ఉద్యమాలకున్న వైరుధ్యాన్ని గుర్తించ లేదు.

వేలసంవత్సరాలుగా భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల వ్యవస్థ తీవ్రత గుర్తించడంలో కమ్యూనిష్టు అగ్ర నాయకత్వం విఫలమయింది. కులం పునాదిలో వున్న వాస్తవం ఆదారంగా పార్టీ కార్యక్రమాల్లో బాగం చేయలేదు.

వర్గపోరాట మంటేఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, సైద్ధాంతిక రంగాలలో పోరాటాలని గుర్తించక పోవడం వలన దానికి తగ్గ ఆచరణాత్మక హొకార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకో లేదు.

సామాజిక (కుల) వైరుధ్యం భారత సమాజ ప్రత్యేకతగా గుర్తించక పోవడం వలన శ్రామిక జనాలనుండి, బహుజనుల నుండి నాయకత్వాన్ని ఎదిగించడానికి ప్రత్యేక కార్యచరణ ఫథకం లేక పోయింది. అన్ని రంగాలలో ప్రత్యామ్న యాలు ప్రజల ముందు పెట్టలేక పోయింది. ఆర్థికసమానత్వం, కుల నిర్మూలన పోరాటాలు ఈ దేశం లో జమిలీగా జరగాల్సివుంటుందని గమనించలేదు. బుద్దుడు, పూలే, అంబేద్కర్ పట్ల వ్యతిరేక లేదా నిర్లక్ష్య వైకరి వదిలి, ప్రజాతంత్ర విప్లవ దశ లో అనివార్య, అవసరమైన శక్తులుగా గుర్తించి ఉండాల్సింది. ప్రతి అంశంలో రెండు పరస్పర విరుద్ధాలుంటాయనేదే గతి తర్క భౌతిక శాస్త్రము చెబుతుంది. వర్గ అస్థిత్వమైతే యాజమాన్య వర్గ అస్థిత్వాల మద్య కార్మికవర్గ అస్థిత్వాలమద్య వైరుధ్యం ముంటుంది. కుల అస్థిత్వాలకు ఈ గతి తార్కిక సూత్రాలు వర్తింప చేస్తే,హొఆధిపత్యకుల అస్తిత్వానికి (ఫీడక కుల అస్థిత్వానికి) అణచ బడ్డ కుల అస్థిత్వానికిహొ (ఫీడిత కుల అస్థిత్వానికి) మద్య వైరుధ్యం వుంటుందని గుర్తించ లేదు. కులవ్యతిరేకపోరాట అవశ్యకత గురించి ఎవరైనా మాట్లాడితే వారికి కుల వాదులనే ముద్రవేసి వారంతా పార్టీను విడిచిపెట్టి పెట్టి పోయేలా చేశారు.చివరకు రిజర్వేషన్ లాంటి సమస్యల పట్ల కూడా ఒక స్పష్టత లేకపోవడం లాంటి కారణాలు ఎన్నోవున్నాయి. బీసీలు సమాజంలో 50% పైగా వుంటారు. వీరికి రాజకీయ రిజర్వేషన్లు కు అన్ని కమ్యూనిష్టు పార్టీలు వ్యతిరేకం. బీసీలు బ్రహ్మణ, క్షత్రీయ, వైశ్యు కులాలతో పోటి పడాలంటారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు యిస్తే కమ్యూనిష్టు పార్టీలకు ఏమి నష్టమో చెప్పరు. పైగా దాటేస్తారు. అదే అగ్ర కులాలకు ఉపయోగ పడే అగ్రకులాల పేదలకు ఉపయోగ పడే 10% రిజర్వేషన్లు మాత్రం ఆగమేఘాల మీద బూర్జువా పార్టీ లతో పోటి పడి సమర్థించారు.సామాజిక న్యాయ సిద్దాంతానికి ప్రతీకగా వున్న అంబేద్కర్ ను, ఆయన కృషిని గుర్తించక పోవడం, వ్యతిరేకంగా ప్రచారం చేయడం, పార్టీ రాజకీయ తరగతుల లో బూర్జువా, కుల వాది అని దుష్ప్రచారం చేయడం కమ్యూనిష్టు ఉద్యమాలకు తీవ్ర నష్టం చేసిందని గుర్తించడం లేదు.క్యాపిటలిజం, బ్రహ్మణీజం శత్రువని ప్రకటించి జీవితాంతం పోరాడిన అంబేద్కర్ ను మాత్రం బూర్జువా అంటారు. సామాజిక న్యాయ పేరిట ఏర్పాటై పని చేస్తున్న ఎస్పీ, బిఎస్పీ, ఆర్జేడీ, రిపబ్లికన్ పార్టీలను కుల పార్టీలని కమ్యూనిష్టులు ముద్రలేస్తారు. ఎన్నడూ కనీసం సోషలిజం గురించి మాట్లాడని సుభాష్ చంద్ర బోస్ పార్టీ పార్వర్డ్ బ్లాక్ పార్టీ నేమో ఏకంగా లెఫ్ట్ ప్రంట్ లో చేర్చుకుంటారు. పార్టీ నాయకత్వం తమకున్న కుల అస్థిత్వాన్నిహొతమ కులచైతన్యాన్ని అధిగమించలేకపోతున్నారు.పైగా తాము పుట్టీ పుట్టడంతోనే కులరహిత, అస్థిత్వ రహితంగా పుడుతామనే భ్రమలనుండి బయటికి రాలేకపోతున్నారు. ఇలాంటికారణాలు ఏమేమి వున్నాయో మరింత లోతుగా వెతకాల్సివుంది. ఇదేవిధంగా మరోక ముఖ్యమైన కారణం కమ్యూనిష్టు పార్టీ చీలిక: అదెలనో చూద్దాం. గతితార్కిక సూత్రాలననుసరించి శతృవైరుధ్యం అయితే చీలడం సరైందవుద్ది, మిత్రవైరుధ్యమైతే చీలడంతప్పవుద్ది. ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా కలిసి వుండడమేసరైంది. దేశంలోవున్న కమ్యూ నిష్టు పార్టీల మద్య వున్నది మిత్రవైరుధ్యాలే తప్ప శతృవైరుధ్యాలు కావు. కాబట్టి చీలడవే తప్పు. భిన్నాభిప్రాయాలుండటం సహజం. వాటి పరిష్కారానికే "కేంద్రీకృత ప్రజాస్వామ్య "నిర్మాణ సూత్రమున్నదే అందుకోసం. కాని అన్ని కమ్యూనిష్టు పార్టీలు, గ్రూపులు "కేంద్రీకృత ప్రజాస్వామ్యం" మానిర్మాణ సూత్రాలంటారు, మాకు శిరోధార్యం అంటారు. కాని అందరూ దానిని ఉల్లంఘించుతున్నవారే. కమ్యూనిష్టు నాయకత్వం "కేంద్రీకృత ప్రజాస్వామ్యం' నిర్మాణ సూత్రం పాటిస్తే కమ్యూనిష్టు ఉద్యమం చీలకుండేది. ఈ సందర్భంగా 'కమ్యూనిష్టు ప్రణాళిక'.లో చెప్పింది గమనార్హం. కార్మికవర్గ పార్టీ లను కొంత మంది నాయకులు పదవి వ్యామోహం తోనో, సంకుచిత ధోరణితోనో చీల్చే ప్రమాదం ఉందని గ్రహించి హెచ్చరించారు. అది ఎలాగో చూద్దాం.

"కమ్యూనిష్టుప్రణాళిక" హొ2వ చాప్టర్ " " కార్మికులు- కమ్యూనిష్టులు" లోని మొదటి 4వాక్యల లోనే కార్మికవర్గపార్టీల చీలికల ప్రమాదాన్ని గుర్తించి మార్క్స చెప్పింది చూడొచ్చు.

ఆ 4 లైనులు మొదటి లైన్ "మొత్తం శ్రామిక వర్గంతో కమ్యూనిష్టుల సంబంధం ఎలా వుంటుంది?"

రెండవ లైన్ "కమ్యూనిష్టులు ఇతర శ్రామికవర్గ పార్టీలకు వ్యతిరేకంగా వేరే పార్టీగా ఏర్పడరు."

మూడవ లైన్ "శ్రామికవర్గ ఉమ్మడి ప్రయోజనాలకు భిన్నంగా విడిగా కమ్యూనిష్టులకు ఏ ప్రయోజనాలు లేవు."

నాల్గవ లైన్ " వాళ్ళు శ్రామికవర్గ ఉద్యమాన్ని తమకు నచ్చిన మూసలో పోతపోయడానికి ఏ సొంత సంకుచిత సూత్రాలనూ రూపొందించరు."పై నాలుగు లైనులు కమ్యూనిష్ణులు చీలొద్దని చెప్పాయి తప్ప చీలి పొమ్మని చెప్పలేదు. కమ్యూనిష్టుపార్టీ చీలకుండా వుండటానికే "కేంద్రీకృత ప్రజాస్వామ్యం" అనే నిర్మాణ సూత్రాన్ని రూపొందిం చాడు లెనిన్. లెనిన్, మావోలు తాము మైనార్టీ లోవున్నప్పుడు ఓపిక, బాద్యత లతో వ్యహరించి మెజారిటీ సాధించుకొని విప్లవాలు జయప్రదం చేసుకున్నారు.

మార్క్స చెప్పిన కార్మీకులంతా ఐక్యం కావాలన్నదృక్పథంను, లెనిన్ చెప్పిన కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పాటించి వున్నట్లైతే భారత కమ్యూనిష్టు ఉద్యమం చీలి వుండక పోయేది. దేశంలో ఒకే కమ్యూనిష్టు పార్టీ వుండేది. ఇంత అస్థవ్యస్త పరిస్థితి దాపురించి వుండకపోయేది.దేశం లో 1885లో కాంగ్రేసు, 1920లో కమ్యూనిష్టుపార్టీ ఏర్పడింది. రాజకీయపార్టీలంటే కాంగ్రేసు, కమ్యూనిష్టులే అనేది1960వ దశకం వరకు జనాలకు తెలిసింది. పాలకవర్గపార్టీ అంటే కాంగ్రేసు, ప్రతిపక్షపార్టీ అంటే కమ్యూనిష్టు పార్టీనే చూసేవారు. కొన్ని చిన్నచిన్న పార్టీలున్నా అవి పెద్ద లెఖ?లోకి రాక పోయేవి. పాలక పక్షంపై సహజంగా వచ్చే వ్యతిరేకత కమ్యూనిష్టులకు ఉయోగపడేది. 1964చీలిక తర్వాత కమ్యూనిష్టు ఉద్యమ మేధావులు, కవులు,హొరచయితలు నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. నెమ్మది నెమ్మదిగా కమ్యూనిష్టు పార్టీ లకు దూరమయ్యారు.హొ ప్రజాసంఘాల చీలికలతో ఒకటి, రెండు రాష్ట్రాలలో తప్ప దేశమంతా బలహీనపడుతూ వచ్చారు. ఓటింగ్ లో కూడా అదే పరిస్థితి.మొదటి చీలిక అనేక చీలికలకు దారి తీసింది. చీలిన ప్రతి గ్రూప్ తాము చీలడం చారిత్రకఅవసరం, అనివార్యం అనడం సహజమై పోయింది. చీలి వారెవరైనా చీలికనుశ్లాఘిస్తారు,

సమర్ధిస్తారు తప్ప చీలిక తప్పనరు. ఫలితంగా చీలికలుపేలికలైన కమ్యూనిష్టుల పట్ల హొప్రజలలో చులకనబావం పెరిగింది. చీలిన పది గ్రూపులలో, ప్రతి గ్రూప్ మిగతా తొమ్మిదిగ్రూపులు, పనికిమాలినవని మార్క్సిజాన్ని వదిలేశాయని, విప్లవానికి ద్రోహం చేశాయని ఒకరి పై మరొకరు దుష్ప్రచారం చేయడమే ఒక కార్యక్రమంగా పెట్టుకొన్నారు. దానికనుకూల సాహిత్యం సృష్టించి క్లాసుల పేరిట మిగతా గ్రూపులపట్ల చులకన బావన, అసహ్యత కలిగేలా భోదిస్తారు. అనివార్యమై నాయకులు కలిసి పని చేయాల్సివచ్చినా కార్యకర్తలు కలువలేని పరిస్థితి ఏర్పడింది. చీలిన ఏగ్రూప్ ను అడిగినా తాము రోజు రోజుకి పెరుతునే వున్నామని చెపుతారు.హొ ఇది వాస్తవ విరుద్ధం కాబట్టి ఆ పార్టీల పట్ల మరియు నాయకుల పట్ల విశ్వాసం కోల్పోతున్నారు చీలిక తర్వాతనే ప్రాంతీయపార్టీలు దేశమంతా పెరిగాయి.జనసంఘం (బిజెపి మాతృక) , చీలిక తర్వాతనే ముస్లీంలీగ్ లాంటి శక్తులు పెరిగాయి. చీలిక తర్వాతనే కమ్యూనిష్టుకార్యకర్తలు, అభిమానులు కమ్యూనిష్టు పార్టీలపై విశ్వాసం కోల్పోయి ఇతర పార్టీలలో చేరికలు ప్రారంభమయినవి. రోజురోజు కొత్త శక్తులు రావల్సింది పోయి ఉన్న వాళ్లే పోతున్న పరిస్థితి.

ఇలాంటి కారణాలరీత్యా, కమ్యూనిష్టులు వెనక పట్టు పట్టడంతో, ప్రత్యామ్నాయం లేక పోవడంతో, ఆ ఖాళీని బిజెపి మరియు కొన్ని రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీలు,తిష్టవేయగలిగాయి. ఇది కమ్యూనిష్టు నాయకుల స్వీయమానసిక దోరణి, భాద్యతరాహిత్య ఫలితమే.

దేశంలో విప్లవాత్మక మార్పులు రాక పోవడానికి కారణం ప్రజలు కాదు. కోచైతన్యం చేయాల్సింది ప్రజలను కాదు. చైతన్యం చేయాల్సింది నాయకులను మాత్రవే. ప్రజలకు కోపమొచ్చినప్పుడల్లా ప్రభుత్వాలను మార్చుకుంటునే వున్నారు. సరైన ప్రత్యామ్నాయాలు ఉన్నప్పుడు ప్రజలెప్పుడు. గురితప్పలేదు. సరైన ప్రత్యామ్నాయం ఏర్పాటు లేనప్పుడు అందుబాటులో ఉన్న ప్రధాన ప్రతిపక్షంకు ఓట్లేసి గెలిపించిన ఉదాహరణ లు అనేకం మన ముందు వున్నాయి. ప్రజలందరూ 'పదురుకొని' లేదా''కూడబలుక్కొని'' నిర్ణయం తీసుకున్నారా అన్నట్లు తీర్పులిచ్చారు. 1977లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పాలన ఓడించారు. 1983లో ఎన్టీఆర్ నుగద్దెనెక్కించారు. బెంగాల్, కేరళ, త్రిపురాలో వామపక్ష ప్రభుత్వాలను తెచ్చుకున్నారు. ఉత్తర ప్రదేశ్, బీహార్ లలో అగ్ర కుల ఆధిపత్యన్నెదిరించి బహుజనులను గెలిపించుకున్నారు. డిల్లీలో కాంగ్రెసు, బిజెపి లను కాదని కేజ్రీవాల్ కు పట్టం కట్టారు. సరైన ప్రత్యామ్నాయం లేనప్పుడు అప్పుడున్న ప్రభుత్వం మీద కోపంతో అంతకంటే అద్వాన్నంగా వున్న ప్రభుత్వాలను కూడా తెచ్చుకున్నది చూస్తూనే ఉన్నాము.హొప్రజల కు విశ్వాసం కలిగించే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకపోవడం కమ్యూనిస్టు పార్టీల తప్పు తప్ప ప్రజలది కాదు.

ఇప్పుడు ఏమి చేయాలి?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాలు పూర్తయినాయి.. బూర్జువాపార్లమెంటరి వ్యవస్థ కుంటుకుంటూ అయినా లౌకిక, ప్రజాస్వామ్యాన్ని కొనసాగిసస్తూ వసస్తూ వుంది. లౌకిక ప్రజాస్వామ్యాన్నైనా మరింత పటిష్ట పరుద్దామని వామపక్ష, బహుజన పార్టీలు కృషి చేస్తున్నాయి. అందుకు రాజ్యాంగ పరిరక్షణ ఒక ప్రజాతంత్ర కర్తవ్యంగా ఎంచుకొని పని చేస్తున్నవి.

కాని 6సంవత్సరాలక్రితం బిజెపి అధికారంలోకి రావడంతో దేశ పరిస్థితి ఆందోళనకరంగా మారింది.హొబిజెపి పచ్చి పాసిస్ట్ పాలనకు బాటలు వేసింది. దళితులు, గిరిజనులు, మైనారిటీ, మహిళలు, వెనుకబడిని తరగతులపై దాడులు ,దౌర్జన్యాలు, హత్యాకాండలు పెచ్చరిల్లి పోతున్నాయి. రేప్, మానభంగాలు నిత్యకృత్యంగా మారినయి. గుండాయిజానికి, హంతకమూఠాలకు పట్టపగ్గాలు లేకుండా పోయినవి. బిజెపి పాలనలో మనుషుల ప్రాణాల కంటే గోవులు, ఏనుగులు, గుడులు, రథాలే మాత్రమే ముఖ్యమని భావించ బడుతున్నవి. ఆధునిక భారతీయ సమాజంలో ఎమర్జెన్సీ యే దుష్టపాలన అనుకున్నాము. కాని మోడి పాలన ఎమర్జెన్సీ కంటే హొఎన్నోరెట్లు ఎక్కువప్రమాదకర మని అందరికి అర్థమయింది. రాజ్యంగానికి ప్రమాదం వచ్చింది. న్యాయ వ్యవస్థ, దర్యాప్తు వ్యవస్థ, పాలకుల చేతిలో పావులుగా మారినవి. ఈ పరిస్థితి మార్చేదెలా అని అభ్యుదయ వాదులంతా ఆందోళన పడుతున్నారు.హొహొదేశంలో అభ్యుదయ వాదులుగా వున్న కవులు, రచయితలు, మేదావులు చాల ఎక్కువ సంఖ్యలోనే వున్నారు. వీరు రెండు ప్రవంతులుగా విడిపోయి వున్నారు. ఒకటి వామపక్ష ప్రవంతైతే రెండోది సామాజిక న్యాయ ప్రవంతి. ఈరెండు ప్రవంతులకు చెందిన వీరంతా మనువాద సంస్కృతికి,హొబిజెపి చేసే దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా స్పందిస్తుంటారు. మనువాద పాలనకు, ఆర్థిక రంగంలో దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమాలు చేసే వామపక్షాలు అభ్యుదయ శక్తులలో ప్రధాన మైనదిగా వున్నద మనువాద బ్రాహ్మణీయ వ్యవస్థ భారతీయ సమాజాన్ని తిరోగమన దిశగా మళ్లిస్తుంది. దీనికెతిరేకంగా బుద్ధుడు, పూలే, పెరియార్, అంబేద్కర్ తదితరుల సామాజిక న్యాయ సిద్దాంతం కైకృషి చేస్తున్న అభ్యుదయ శక్తులు చురుకుగా పని చేసే సామాజిక శక్తులు మరో ప్రథాన శక్తిగా వున్నది.

ఈరెండు శక్తుల మద్య ఐక్యత తక్షణ కర్తవ్యం గా కమ్యూనిష్టు లు గుర్తించాలి. అన్ని అభ్యుదయ శక్తులకు కేంద్రం గా కమ్యూనిష్టు లు నిలవాలి. ఈ శక్తులన్నీటి కి విశ్వాసం కలిగించాలంటే దేశంలో వున్న కమ్యూనిష్టులంతా నేపాల్ కమ్యూనిష్టు లను ఆదర్శం తీసుకోవాలి. తక్షణమే సిపిఐ, సిపిఎంలైనా విలీనం కావాలి. అప్పుడు కమ్యూనిష్టు పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల కార్యకర్తలు, కమ్యూనిష్టు సానుభూతి పరులంతా ఉత్సాహంగా కదులుతాయి. కమ్యూనిషేతర అభ్యుదయ శక్తులన్నీటికి భరోసా ఏర్పడుతుంది. అభ్యదయ శక్తుల మద్యవుండే అనవసర, చిన్న చిన్న అంశాలపై వున్న విభేదాలు కూడ ప్రక్కలకు పోతాయి. దేశంలో వున్న ప్రధాన అభ్యుదయ శక్తులన్నీ ఒకే వేదికపైకి రావడం సులభమవుద్ది. మనువాద బ్రాహ్మణీయ పాసిస్టు శక్తుల నివారించడం, కమ్యూనిష్టుల పునర్ వైభవం అసాద్యమేమికాదు.

**రాములు.జి**
**9490098006**



# ఒక్కటైనా రిలీజ్ కాలేదు.. అప్పుడే అంత క్రేజా..?



ఒకటో సినిమా అయినా రిలీజ్ కాలేదు. అప్పుడే నాలుగు సినిమాలకు సంతకాలు చేసింది ఈ కుర్ర బ్యూటీ. ఇటీవలి కాలంలో ఇంత క్రేజుతో దూసుకొచ్చిన మరొక భామ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంతకీ ఎవరీభామ? అంటే..ఉప్పెన ఫేం కృతి శెట్టి. చారెడేసి కళ్లు చిక్లెట్ బుగ్గలతో తెగ ఊరిస్తున్న ఈ అమ్మడికి యూత్‌లో ఉన్న క్రేజు అంతా ఇంతా కాదు. ముఖ్యంగా స్కూల్ కాలేజ్ బోయ్స్ అయితే పడి చస్తున్నారు. ఎట్టకేలకు తొలి పరిచయ చిత్రం 'ఉప్పెన' ఫిబ్రవరి 12న థియేటర్లలోకి వస్తోంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలన్న తపన పరిశ్రమ వర్గాలకు ఉంది. ఇది బ్లాక్ బస్టర్ అయితే ఆ క్రెడిట్‌లో సగం కృతికే దక్కుతుందంటే అతిశయోక్తి కాదు. తన అందం చందం అభినయం నవ్వే తీరు ప్రతిదీ కుర్రాళ్ల గుండెల్లోకి అంతగా కనెక్టయిపోయింది. ఇది మెగా డెబ్యూ హీరో వైష్ణవ్ తేజ్ కి పెద్ద ప్లస్ కానుందంటే అతిశయోక్తి కాదు. ఇక ఆరంభ హీరోగా అతడు కూడా ఎంతో నేచురల్ పెర్ఫామెన్స్‌తో కనిపిస్తున్నాడని టీజర్లు పోస్టర్లు చెప్పకనే చెప్పాయి. ఉప్పెన రిలీజ్‌కి ముందే కృతి నాలుగు సినిమాలకు సంతకాలు చేసిందన్నది ఓ గుసగుస. నాని సరసన 'శ్యామ్ సింఘం రాయ్' .. దర్శకుడు మోహన్ కృష్ణ ఇంద్రగంటితో కలిసి తదుపరి రెండు ప్రాజెక్టులకు సంతకాలు చేసిందట. సుధీర్ బాబు-ఇంద్రగంటి మూవీలోనూ కృతి నాయిక. ఆ ప్రాజెక్టులతో పాటు ఇతర నిర్మాతలు తన సంతకం కోసం వెయిట్ చేస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఇక కృతిలోని మెస్మరైజింగ్ క్వాలిటీకి జయాపజయాలతో సంబంధం లేకుండా ఆఫర్లు వస్తుండడం ఆసక్తికర చర్చకు తావిచ్చింది. యువహీరోల సరసన ప్రేమ కథలకు కృతి తప్పనిసరి ఆప్షన్ అవుతుందని భావిస్తున్నారు. ఇప్పుడు బంతి కృతి కోర్టులోనే ఉంది. ఏది ఎంపిక చేయాలి? ఏది వదిలేయాలి? అన్నది తనే నిర్ణయించాలి. ఒక ఆరంభ నాయికకు ఇంత ఘనమైన ఆరంగేట్రం ఇంకేదీ ఉండదేమో!

# మాస్టర్ ఫ్లాప్‌తో ఈ బ్యూటీ సన్నివేశమేంటి?



మాలీవుడ్ బ్యూటీ మాళవిక మోహనన్ సోషల్ మీడియా స్టంట్ గురించి తెలిసినదే. నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో ఈ అమ్మడు ఇప్పటికే కుర్రకారు గుండెల్లోకి దూసుకెళ్లింది. కానీ ఈ భామ కెరీర్ ఆశించినంత జెట్ స్పీడ్ అందుకునేందుకు ఆస్కారం కనిపించడం లేదన్న సింప్టమ్స్ బయటపడడమే బ్యాడ్ లక్. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మోహనన్ కుమార్తెగా తెరకు పరిచయం అయినా తనవైన అందచందాలు యాక్టివ్‌నెస్‌తో ఇండస్ట్రీ వర్గాల్ని ఆకర్షించిన మాళవిక సూపర్ స్టార్ రజనీకాంత్ పేట (పెట్టా -తమిళ్) లో నటించింది. ఆ తర్వాత దళపతి విజయ్ సరసన మాస్టర్ లోనూ తనే నాయిక. కానీ ఏం ప్రయోజనం? మాస్టర్ తమిళంలో ఫర్వాలేదనిపించినా.. తెలుగు ఆడియెన్ ని ఏమంత మెప్పించలేకపోయింది. దీంతో ఈ బ్యూటీ ఇటు తెలుగు పరిశ్రమలో బిజీ అయ్యే ఛాన్స్ లేకుండా పోయింది. ఇంతకుముందే దేవరకొండ సరసన హీరో చిత్రంలో అవకాశం అందుకుంది. కానీ ఆ మూవీకి కొంత చిత్రీకరణ సాగాక బ్రేక్ పడింది. ఇప్పుడు మాస్టర్ ఏమంత మెప్పించలేదు. దీంతో మాళవిక టాలీవుడ్ కెరీర్ పై నీలినీడలు అలుముకున్నాయి. ఇంతకుముందు బన్ని.. చరణ్ వంటి బడా స్టార్లు ఈ అమ్మడికి అవకాశం ఇస్తున్నారని ప్రచారమైనా ఇప్పుడు ఏ కదలికా లేదు. మరి ఒక ఫ్లాప్ ప్రభావం అంతగా కెరీర్ పై ఉంటుందా? అంటే దానికి కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# మహేష్.. రాజమౌళి కాంబో మూవీ బడ్జెట్



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్ఆర్ఆర్ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చేసింది. ఈ ఏడాది అక్టోబర్ లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లుగా ఇప్పటికే ప్రకటన వచ్చింది. భారీ స్థాయిలో అంచనాలున్న ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత రాజమౌళి చేయబోతున్న సినిమా ఏంటీ అంటే ప్రతి ఒక్కరు ఠక్కున చెబుతున్నది మహేష్ బాబుతో అని. రాజమౌళి గత కొన్నాళ్లుగా మహేష్ బాబుతో సినిమాను వాయిదా వేస్తూ వస్తున్నారు. మగధీర తర్వాతే మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో కేఎల్ నారాయణ నిర్మాణంలో ఒక సినిమా రావాల్సి ఉంది. కాని కొన్ని కారణాల వల్ల సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వచ్చింది. బాహుబలి తర్వాత పక్కా అనుకుంటే ఆర్ఆర్ఆర్ ను మొదలు పెట్టాడు. పలు ఇంటర్వ్యూల్లో ఆర్ఆర్ఆర్ తర్వాత తాను ఖచ్చితంగా మహేష్ తో సినిమాను చేస్తానంటూ జక్కన్న చెప్పుకొచ్చాడు. అది వచ్చే ఏడాది ద్వితీయార్థంకు పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయంటూ సమాచారం అందుతోంది. ఇప్పటికే జక్కన్న తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఒక కథను సిద్దం చేశాడని కూడా తెలుస్తోంది. ఆర్ఆర్ఆర్ పూర్తి అయ్యి విడుదల అయిన తర్వాత జక్కన్న ఆ కథపై కూర్చుంటారు. ఆ కథను తన విజన్ కు తగ్గట్లుగా మార్చుకుని స్క్రిప్ట్ ను రెడీ చేసుకుంటాడు. అలా వచ్చే ఏడాదికి మహేష్ కోసం స్క్రిప్ట్ రెడీ అవుతుందని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇక జక్కన్న మరియు మహేష్ ల కాంబో మూవీకి దాదాపుగా రూ.250 కోట్ల బడ్జెట్ ను పెట్టేందుకు నిర్మాత కేఎల్ నారాయణ సిద్దంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయి. జక్కన్న ఈ సారి చాలా విభిన్నంగా సైన్స్ ఫిక్షన్ కథాంశంతో సినిమాను చేసేందుకు సిద్దం అవుతున్నాడట. పాన్ ఇండియా మూవీగా రూపొందబోతున్న ఈ సినిమాతో మహేష్ ను సరికొత్తగా జక్కన్న చూపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. హాలీవుడ్ రేంజ్ టెక్నికల్ వ్యాల్యూస్‌తో పాటు ఒక అద్భుతమైన స్టోరీ లైన్ ను జక్కన్న మహేష్ కాంబో మూవీకి సెట్ చేసినట్లుగా తెలుస్తోంది. వచ్చే ఏడాది అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# తడిపొడి అందాలతో గోల పెట్టిస్తున్న కోడలు



తడి పొడి అందాలతో ఏ్ డిపెంచ డం అన్నది పెద్ద తెరపైనే కాదు ఆఫ్ ద స్క్రీన్ కూడా కొందరికి కొత్తేమీ కాదు. ముఖ్యంగా అమెరికా కోడలు ప్రియాంక చోప్రా బాత్ టబ్ సన్నివేశాలు. హబ్బీ నిక్‌తో బెడ్ రూమ్ రొమాన్స్ కి సంబంధించిన సన్నివేశాలు.. పబ్లిక్ పార్క్ లో పెదవి ముద్దు సంతకాలు.. ఓపెన్ టాప్ మందు పార్టీలు వగైరా వగైరా పలు సందర్భాల్లో వైరల్ అయ్యాయి. అవన్నీ అభిమానులతో పాటు ఇండస్ట్రీలోనూ హాట్ టాపిక్ అయ్యాయి. ఇప్పుడు మరోసారి అలాంటి చర్చే మొదలైంది. పీసీ నెవ్వర్ బిఫోర్ అనిపించే హాట్ వెట్ లుక్ లో కనిపించింది. తడి పొడి అందాల తమకం అంటే ఏమిటో నేరుగానే అభిమానులకు ఆవిష్కరించింది. తడిసిన కురులను సవరించుకుంటూ హెయిర్ ఆయిల్ ప్రమోషన్ కి రెడీ అయిన ఫోటోల్ని ట్విట్టర్ లో షేర్ చేసింది పీసీ. ఇక బాత్ టవల్ చుట్టుకుని అలా తడిసిన అందాల్ని ఆరబోసిన వైనం కుర్రకారులో హాట్ టాపిక్ గా మారింది. ఇంకా సమ్మర్ రాకముందే అగ్గి రాజేస్తున్న కోడలు వ్యవహారం వాట్సాపుల్లోనూ వైరల్ అయి పోతోంది. ఏదేమైనా ఒక హెయిర్ ఆయిల్ ప్రచారానికి అవసరమైన సరుకును సప్లయ్ చేసింది పీసీ. దీనికి నిక్ కూడా స్పందించాడు. బాలీవుడ్ వర్సెస్ హాలీవుడ్ .. వై ఐయామ్ లుకింగ్.. లెస్ వైట్ .. లెస్ బ్రౌన్.. మేక్ ఇట్ వైట్ .. మేక్ ఇట్ డార్కర్ అంటూ కవితనే అల్లారు నిక్ అనే ముంబై అభిమాని.


## మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

**అయితే రండి, కదలి రండీ**

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989